
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States



రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్, ఎమ్మెల్యేలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం వర్గ ప్రజలు -విజయవాడ,మార్చి 27 (వార్తాప్రభ) :


సంపుటి : 24 | సంచిక : 30 | ది. 28-3-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే అసెంబ్లీ సీట్లు పెంచలేదు

- ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి
- అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి
- ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనభలో సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం



**హైదరాబాద్,మార్చి 27 (వార్తాప్రభ) :** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనభలో సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదు. ప్రస్తుతం డీలిమిటేషన్ జనాభా ప్రాతిపదికన జరుగుతోంది. 1971లో రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్‌ను 25 ఏళ్లు నిలిపేశారు. డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొంది. ఇటీవల తమిళనాడు సీఎం స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు చేశారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయి కూడా వ్యతిరేకించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారు. జనాభా నియంత్రణపై కేంద్రం ఆదేశాలను దక్షిణాది రాష్ట్రాలు పాటించాయి. ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రస్తుతం లోక్‌సభలో 24 శాతం ప్రాతినిధ్యం ఉంది. డీలిమిటేషన్ జరిగితే ఇది 19 శాతానికి పడిపోతుంది. దీనికి వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలి. ప్రభుత్వం పెట్టే తీర్మానానికి పార్టీలకు అతీతంగా మద్దతు ఇవ్వాలి. ఏపీ, తెలంగాణ శాసనసభ నియోజకవర్గాలు పెంచాలని పునర్విభజన చట్టంలో ఉంది. ఇప్పటి వరకు శాసనసభ నియోజకవర్గాలను పెంచలేదు. 2011 జనాభా లెక్కల ప్రకారమే సిక్కిం, జమ్ము కశ్మీర్ నియోజకవర్గాలను పెంచారు. రాజకీయ ప్రయోజనం లేకపోవడంతోనే తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ సీట్లు పెంచలేదు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మీరు కేంద్రంతో కొట్లాడండి - మేం మద్దతిస్తాం : అసెంబ్లీలో కేటీఆర్

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడట్లేదని ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్
- అప్పులపై ఎందుకు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని శాసన సభలో ఆగ్రహం



**హైదరాబాద్, మార్చి 27 (వార్తాప్రభ) :** దేశంలో రాష్ట్రాల ఏర్పాటు అనేది 1952 నుంచి కొనసాగుతూ వస్తోందని బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. చివరగా 2001లో నాటి ఎన్డీయే ప్రభుత్వం 3 రాష్ట్రాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఝార?ండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ రెండున్నర దశాబ్దాల్లో ఇంకా బాలారిష్టాలు అధిగమించలేదని, ఇటీవలే సెక్రటేరియట్, అసెంబ్లీలు కట్టుకున్నారని తెలిపారు.

**అగ్రగామిగా తెలంగాణ నిలబడింది :** ఏర్పడిన మొట్టమొదటి దశాబ్ద కాలంలోనే మెరుపు వేగంతో దూసుకెళ్లింది మన తెలంగాణే అని, స్వల్ప సమయంలో ఇంత ప్రగతి సాధించడం మనందరికి గర్వకారణమని వెల్లడించారు. గత పదేళ్లలో అభివృద్ధి పథంలో మెరుపు వేగాన్ని ఆవిష్కరించి తెలంగాణను అగ్రగామిగా కేసీఆర్ నిలబెట్టారని కొనియాడారు. పరిపాలనలో కొత్త ఒరవడిని, ప్రణాళికల రూపకల్పనలో సరికొత్త పంథాను అనుసరించామని, 2014 నుంచి 2022 వరకు వృద్ధి రేటు తీసుకుంటే 17.57 శాతంతో అగ్రగామిగా తెలంగాణ నిలబడిందని వివరించారు.

**తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోంది:** తెలంగాణకు మేలు జరగాలని, తెలంగాణ ప్రజలు బాగుండాలని, అధికారంలో ఏ పార్టీ ఉన్నా రాష్ట్రం బాగుండాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. పదవులు శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. తెలంగాణ పథకాలను కేంద్రం అనుకరిస్తోందని, తమకు జరిగిన అన్యాయంపై డిప్యూటీ సీఎం మాట్లాడకపోవడం బాధేసిందని అన్నారు.

**మేము కూడా మద్దతిస్తాం:** పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని విమర్శించారని గుర్తు చేశారు. తమకు వచ్చిందే సున్నానే మరి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు వచ్చింది గుండు సున్నా కాదా అని నిలదీశారు. పసుపు బోర్డు ప్రకటించి ఆ బోర్డుకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు. కొట్లాడకపోతే కేంద్రం నిధులు కూడా ఇవ్వదని, పోరాడాల్సిందేనని చెప్పారు. కేంద్రంతో గట్టిగా మాట్లాడేందుకు తాము కూడా మద్దతిస్తామని అన్నారు.

**రేవంత్‌రెడ్డి ఏం సాధించారు :** సత్సంబంధాలు ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రతి పనిలో గత ప్రభుత్వమని తమని విమర్శిస్తున్నవారు కేంద్రంపై ఎందుకు మాట్లాడలేకపోతున్నారని నిలదీశారు. తెలంగాణలోని ప్రముఖ ఆలయాలకు కేంద్రం ఒక్క రూపాయైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని, కుంభమేళాకు కేంద్రం నిధులు ఇస్తుందని, సమ్మక సారలమ్మ జాతరకు ఎందుకు నిధులు ఇవ్వరని, మనం అడగకపోతే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. తెలంగాణ1 ట్రిలియల్ ఎకానిమీ కావాలంటే ప్రస్తుత ధరల ప్రకారం 35 ఏళ్లు పడుతుందని, పీఎం రెండు కోట్ల ఉద్యోగాలు, సీఎం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తమన్నారని గుర్తు చేశారు. పీఎం, సీఎం పచ్చి అబద్ధాలు చెప్తున్నారని, కేంద్రంతో సఖ్యత వల్ల రేవంత్‌రెడ్డి ఏం సాధించారని నిలదీశారు. అప్పులపై ఎందుకు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆర్థిక వ్యవస్థ గురించి ఎవరికీ పెద్ద అవగాహన లేదని, 10 ఏళ్ల తర్వాత సకల సౌకర్యాలతో రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పామని అన్నారు.

## మార్చి 30, 31 తేదీల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పని దినాలు - ఆర్.పీ. సిసోడియా



**అమరావతి,మార్చి 27 (వార్తాప్రభ) :** ఆర్థిక సంవత్సరం ముగింపు నేపథ్యంలో మార్చి 30, 31 సెలవు దినాల్లో కూడా అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయాలకు పని దినాలుగా ప్రకటిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. ఆంధ్రప్రదేశ్ స్టాంపులు & రిజిస్ట్రేషన్ కమిషనర్ అందించిన నివేదిక నేపథ్యంలో, ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించిన అనంతరం తీసుకుంది. ఉత్తర్వుల ప్రకారం, పై కార్యాలయాలు మార్చి 30 & 31 తేదీల్లో ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు పనిచేస్తాయి. ఆంధ్రప్రదేశ్ స్టాంపులు , రిజిస్ట్రేషన్ కమిషనర్ & ఇన్‌స్పెక్టర్ జనరల్ ఈ ఉత్తర్వులను అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిసోడియా ఆదేశించారు.

### గ్రామ పంచాయితీ కార్యాలయం, పెదపట్నం
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 27-03-2025

కృష్ణాజిల్లా, బందరు మండలం, పెదపట్నం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:29-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- గడిదేసి అనూష, సర్పంచ్, పెదపట్నం గ్రామ పంచాయితీ
సం/-ఎ.వెంకటేశ్వరరావు, కార్యదర్శి, పెదపట్నం గ్రామ పంచాయితీ

### గ్రామ పంచాయితీ కార్యాలయం, కానూరు
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2025 తేది : 27-03-2025

కృష్ణాజిల్లా, బందరు మండలం, కానూరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01-04-2025 నుండి 31-03-2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది:29-03-2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- చెక్కా లక్ష్మి, సర్పంచ్, కానూరు గ్రామ పంచాయితీ
సం/-ఎ.వెంకటేశ్వరరావు, కార్యదర్శి, కానూరు గ్రామ పంచాయితీ

## మాది మాయ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు..

చెప్పింది చేసి చూపించే ప్రభుత్వం

- గత ప్రభుత్వంలో మిమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు
- అర్హులైన ప్రతిఒక్కరికీ పరిహారం అందిస్తాం...
- ఆదాయం, జీవనప్రమాణాలు పెంచేందుకు చర్యలు
- పోలవరం నిర్వాసితులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్న నిర్వాసితులు







**పోలవరం,మార్చి 27 (వార్తాప్రభ) :** 'పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి. ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. 2027 నాటికి పునరావాసం పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తున్నాం. వీలైతే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు వదలకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం. 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి, 2026 డిసెంబర్‌కే పునరావాసం కల్పించం కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని అధికారులను కోరుతున్నా. అందుకు అవసరమైన సిబ్బందిని ఇస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు గురువారం ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం నిర్వాసితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.

**ఖర్చుచేసే ప్రతిపైసా నిర్వాసితులకే చెందాలి ..** 2014లో మేము అధికారంలోకి రాకముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రూ.4,311 కోట్ల పరిహారం చెల్లించాం. కానీ 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదు. కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవు. పోలవరం పూర్తవ్వాలంటే తెలంగాణలోని 7 ముంపు మండలాలు ఏపీలో విలీనం చేయాలని అప్పట్లో ప్రధాని మోదీని ఒప్పించాం. వీలైనంత వరకు మీకు న్యాయం చేసి ఆదుకోవాలని ముందుకెళ్లాం. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లో రూ.829 కోట్లు జమ చేశాం. 2014-19 మధ్య మా ప్రభుత్వం ఇచ్చే పరిహారం సరిపోదని ప్రతిపక్షంలో ఉన్న జగన్ రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నాడు...ఇచ్చాడా.? ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఒక్కపైసా బాధితులకు రూపాయి కూడా ఇచ్చింది లేదు. కనీసం వరదలు వచ్చినప్పుడు కూడా మిమ్మల్ని పట్టించుకోలేదు. మళ్లీ రానున్న రోజుల్లో మీ దగ్గరకు వచ్చి అది చేస్తాం... ఇది చేస్తాం అని చెప్పి మీ వద్దకు వస్తారు. గత పాలకులు పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టించారో చూశాం. 2019లో మా ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేది. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయాంది. రూ.400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయింది. ఇప్పుడు మళ్లీ రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా వృథా చేశారు. ఖర్చు పెట్టే ప్రతిపైసా మీకే చెందాలి. ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు చేయాలి తప్ప దుర్వినియోగం చేయకూడదు.

**గత పాలకులు పోలవరం నిధులు మళ్లించారు..** నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశాను. 33 సార్లు ప్రాజెక్టును సందర్శించాను. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం.. ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వం. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత పాలకులు ఇతర అవసరాలకు మళ్లించారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తయి ఉంటే మీరు ఈ పాటికే స్థిరపడేవారు. పోలవరం హైడల్ ప్రాజెక్టు పూర్తయి ఉంటే రూ.2,500 కోట్ల ఆదాయం వచ్చేది. దాన్ని కూడా ఆలస్యం చేయడంతో అదనపు భారం పడి ఖర్చు కూడా పెరిగింది.

**మా ప్రభుత్వంలో మాయమాటలు చెప్పేవారు లేరు..** పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటాం మీరు బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించారు. మీరు ధైర్యంగా ఉండండి. ఇది మీ ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం. మంచిని మంచిగా చెప్తే మరింత మంచి జరుగుతుంది. మంచి చేసిన వారికి సహకరించకపోతే తప్పే అవుతుంది. ఈ ప్రభుత్వంలో దళారులు, దొంగలు, మోసగాళ్లు, మాయ మాటలు చెప్పేవారు అస్సలు లేరు. చేసే పని మాత్రమే చెప్పి చేసి చూపిస్తాం. ప్రాజెక్టు కోసం గిరిజనులు ఎక్కువ త్యాగం చేశారు. ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75 వేలు అదనంగా మన కూటమి ప్రభుత్వం అందిస్తోంది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## టీడీపీ భారీ మెజారిటీలు మంచులా కరిగిపోతున్నాయా ..?



**అమరావతి,మార్చి 27 (వార్తాప్రభ) :** 2024 లో జరిగిన సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీ తో ఘనవిజయం సాధించి అధికారం లోకి వచ్చింది . 2019 ఎన్నికల లో తెలుగుదేశం పార్టీ కేవలం 23 సీట్ల కే పరిమితం అయింది .వైసిపి నుంచి పోటీ చేసిన వారు అందరూ భారీ...అతి భారీ మెజార్టీల తో ఘనవిజయాలు సాధించారు .. వైసీపీకి ఏకంగా 150 సీట్లు దక్కాయి. అంత బాగానే ఉంది ఐదేళ్లలో వైసిపి తీవ్రమైన ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు .. ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు 2024 ఎన్నికలలో ఆయనకు ఘోర పరాజయాన్ని రుచి చూపించాయి .తెలుగుదేశం పార్టీని జగన్ 23 సీట్లకు పరిమితం చేస్తే మొన్న ఎన్నికలలో కూటమీ పార్టీలు అన్నీ కలిసి జగన్ ను కేవలం 11 సీట్లకే పరిమితం చేశాయి .. కూటమి నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎంపీ అభ్యర్థులు భారీ మెజార్టీ తో ఘన విజయాలు సాధించారు. అయితే భారీ మెజార్టీలు కరిగిపోక తప్పదని ప్రజల్లో సరైన పట్టు లేకపోతే ప్రజలకు మంచి చేయకపోతే.. ఏం జరుగుతుందో.. మొన్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయిన వైసిపి అభ్యర్థులకు బాగా తెలుసు. 2019 లో భారీ మెజార్టీతో గెలిచిన వారు అందరూ గత ఎన్నికలలో అంతకు మించిన మెజార్టీలతో చిత్తుచిత్తుగా ఓడిపోయారు.ఇక ఇప్పుడు కూటమి ప్రభుత్వం నుంచి మూడు పార్టీలలో ఉన్న ఎమ్మెల్యేలలో చాలా మంది అప్పుడే ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను తెచ్చుకుంటున్నారు.గత వైసీపీ ఎమ్మెల్యే లాగానే టిడిపి ఎమ్మెల్యేలు కూడా మా చేతిలో ఏమీ లేదు.. అంతా మంగళగిరి పార్టీ కార్యాలయం నుంచే జరుగుతున్నది అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా దోపిడీలు అవినీతి సొంత పార్టీ క్యాడర్ ను ఇబ్బంది పెట్టడం భారీ స్థాయిలో కమిషన్లు చేస్తూ తమ పబం గడుపుకుంటున్నారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే అప్పుడు వీరుపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తోంది. మీరు మారకపోతే 2024 ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల మెజార్టీలు ఎలా కరిగిపోయాయో వీరి మెజార్టీలు కూడా కరగటం అప్పుడే మొదలైంది అన్న చర్చలు ఏపి రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

### ప్రకటన

కృష్ణాజిల్లా బందరు మండలం బొర్రపోతుపాలెం గ్రామ కాపురస్తుడైన కోరసిక నాగమణి గారి కుమారుడు నాంచారయ్య గారికి చెందిన పెడన సబ్ రిజిస్టార్ ఇలాకా బొర్రపోతు పాలెం గ్రామంలో దస్తావేజు నెంబర్ 747/1984 కు చెందిన RS NO.59/1 లో 0.50 సెంట్లు మరియు 59/3 బి లో 0.78 సెంట్లు వెరసి 1.28 సెంట్లు భూమి కలదు. కోరసిక నాంచారయ్య గారు 1999వ సంవత్సరంలో మరణించినారు. వారి తదనంతరం ఆయన భార్య అయిన కోరసిక నాంచారమ్మ గారికి ఆస్థి సంక్రమించినది. సదరు ఆస్తిని నాంచారమ్మ గారు వారి కుమారులు కలసి వారి కుమార్తె అయిన శ్రీమతి మంగదొడ్డి వీర కుమారి గారికి దస్తావేజు నెంబర్ 102 / 2022 RS NO.159/1 లో 0.50 సెంట్లు భూమి పార్టీషన్ చేసి వున్నారు. మంగదొడ్డి వీర కుమారి గారు ఆస్తిని కూతురు అయిన గొరిపర్తి స్వాతి గారికి దస్తావేజు నెంబరు 5708 /2024 సర్వే నెంబరు 59 /1 లో 0.50 సెంట్లు భూమిని దఖలు చేసినారు. బుద్దాల పాలెం పిఎసిఎస్ లో గొరిపర్తి స్వాతి గారు రైతు నేస్తం రుణము కొరకు దరఖాస్తు చేసి ఉన్నారు. సదరు ఆస్తి నందు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరాలు ఉన్నప్పటికీ ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోపు తెలియజేయగలరు.

**కె నాగమల్లేశ్వరావు**
న్యాయవాది, మచిలీపట్నం.

## ఇక ఖాతాకు నలుగురు నామినీలు.. 'బ్యాంకింగ్' బిల్లుకు ఆమోదం..

**న్యూఢిల్లీ, మార్చి 27 (వార్తాప్రభ) :** ఇప్పటివరకు ఒక బ్యాంకు ఖాతాకు ఒకరే నామినీగా ఉండేవారు. ఇక నుంచి మనం గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా పెట్టుకోవచ్చు. ఇదే రూల్ బ్యాంకుల ఫిక్స్‌డ్ డిపాజిట్ల(ఎఫ్‌డీ)కు కూడా వర్తిస్తుంది. ఈమేరకు ప్రతిపాదనలతో కూడిన బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు-2024పై పార్లమెంటు ఆమోద ముద్ర వేసింది. ఇవాళ రాజ్యసభలో ఈ బిల్లుకు మెజారిటీ ఓట్లు లభించాయి. అంతకుముందు 2024 డిసెంబరులో ఈ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. లాకర్ల విషయానికి వస్తే.. వాటికి పాత పద్ధతిలోనే ఒకరికి మించి నామినీలను పెట్టుకోవచ్చు. అయితే వారికి ప్రయారిటీని నిర్ణయించుకోవాలి. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు-2024లోని కీలక అంశాలు ఇలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పరిధిలోని బ్యాంకులు ఇప్పటివరకు ప్రతీ రెండో శుక్రవారం, నాలుగో శుక్రవారంలలో ఆర్‌బీఐకు రిపోర్టింగ్ చేసేవి. అవి ఇక నుంచి ప్రతినెలా 15న, 30న రిపోర్టింగ్ చేయాలి. ప్రభుత్వం వద్ద నమోదైన కంపెనీలలోని డైరెక్టర్ల కనీస వాటా మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచారు. డైరెక్టర్ హోదాలో ఉన్నవారు కంపెనీలోని 10 శాతం ఈక్విటీని కలిగి ఉండొచ్చు. సహకార బ్యాంకుల డైరెక్టర్ల పదవీ కాలాన్ని ఎనిమిదేళ్ల నుంచి పదేళ్లకు పెంచారు. కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టరుగా ఉండేవారు, రాష్ట్ర సహకార బ్యాంకు బోర్డులోనూ సభ్యుడిగా వ్యవహరించొచ్చు. ఆడిటర్లకు వేతనాల చెల్లింపులో బ్యాంకులకు స్వేచ్ఛను కల్పించే నిబంధన సైతం సవరించిన చట్టంలో ఉంది.

**రుణాల ఎగవేతదారులపై కఠిన చర్యలు..** ఉద్దేశపూర్వకంగా బ్యాంకుల అప్పులను ఎగ్గొట్టే వాళ్లను వదిలేది లేదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తేల్చి చెప్పారు. వాళ్ల నుంచి అప్పులను వసూలు చేసేందుకు బ్యాంకులు తగిన చర్యలు చేపడతాయని స్పష్టం చేశారు. బ్యాంకుల అప్పులను 'రైట్ ఆఫ్' చేయడం అంటే మాఫీ చేసినట్టు కాదన్నారు. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు-2024పై రాజ్యసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ నిర్మల ఈ వివరాలను వెల్లడించారు.

## విభజించి విద్యుత్ సరఫరాతో నాణ్యమైన విద్యుత్ సరఫరా

● విద్యుత్ శాఖ ఏఈ విజయభాస్కర్



**విసన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో అగ్రికల్చర్ రెండుగా విడగొట్టడం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈ విజయభాస్కర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. 33/1 కెవి సబ్ స్టేషన్ నందు 254 ట్రాన్స్ఫార్మర్లు గతంలో ఒకే ఫీడర్ మీద ఉండటం వలన విద్యుత్ అంతరాయాలు ఎక్కువగా ఉండేవని ఇప్పుడు కొత్తగా ఛార్జ్ చేసిన 11 కెవి తో అమ్మవారి చెరువు ఫీడర్ కు సంబంధించి 115 ట్రాన్స్ఫార్మర్లు మళ్లించడంతో వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా భారం తగ్గించడం జరిగిందని ఏ ఈ తెలియజేశారు. దీనివలన విసన్నపేట సబ్ స్టేషన్ ఉత్తరభాగం నుండి ఈశాన్యభాగం వరకు ఉన్న వ్యవసాయ భూములు కలుపుకొని సత్తుపల్లి రోడ్డు లోని వాగు మరియు కమ్మటూరు వాటర్ ట్యాంక్ వరకు విద్యుత్తు సరఫరా నూతనంగా విడగొట్టిన భాగములో కలపడం జరిగిందన్నారు. మూడు కే యం 11 కేవీ లైను మరియు 33 / 11 కె.వి విస్సన్నపేట సబ్స్టేషన్ నందు ఆన్ ఆఫ్ పరికరాలు అనడం జరిగిందని అంతరాయాలను అధిగమించి విజయం సాధించామని విద్యుత్ అధికారులు తెలియజేశారు.

## భారతీయ విశ్వవిద్యాలయ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థినిలు..



**మైలవరం,మార్చి 27 (వార్తాప్రభ) :** ఈనెల 29 నుంచి తమిళనాడు లోని అలగప్పా యూనివర్సిటీలో విశ్వవిద్యాలయం నందు జరగనున్న జాతీయ అంతర్ విద్యాలయాల మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కృష్ణ యూనివర్సిటీ తరపున స్థానిక డా.లకి రెడ్డి హానిమిరెడ్డి డిగ్రీ కళాశాలలో బి ఎస్ సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.భువనేశ్వరి కె.రమాదేవిలు తమ ప్రతిభను ప్రదర్శించి ఆల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి గురువారం తెలిపారు.గతవారం విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాల నిర్వహించిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో వీరు ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. ఎల్ హెచ్ ఆర్ కళాశాల నుంచి ఇద్దరు క్రీడాకారు లు జాతీయ పోటీలకు ఎంపిక కావటం కళాశాలకే గర్వకారణమని ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి అన్నారు.కె.భువనేశ్వరి కె.రమాదేవి లు జాతీయ పోటీల్లో మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షించారు.క్రీడాకారులను కళాశాల అధ్యాపక అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ప్రముఖ వైద్యులు మెట్ల మధుసూదన్‌రావు కు "వైద్య సేవా రత్న అవార్డు" ప్రధానం



**మచిలీపట్నం, మార్చి 27 (వార్తాప్రభ) :** ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మెట్ల మధుసూదన్ రావు (ఎం.డి.డి ఎం. న్యూరాలజిస్ట్) కి బందరుకు చెందిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు ప్రజలకు చేస్తున్న వైద్య సేవలను గుర్తించి "వైద్య సేవ రత్న" బిరుదులిచ్చి గౌరవించడం జరిగినది. బుధవారం సన్ స్టార్ స్కూల్ ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో "ఉగాది పురస్కారాలు" సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మధుసూదన్ రావు కి "వైద్య సేవ రత్న" బిరుదును ప్రధానం చేసి గౌరవించినారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పదవల మోహన్ త్రినాథ్, ప్రముఖ గోస్వామి, పలాస్త్రి అధినేత ఎర్ర జ్ఞాన సుబ్రహ్మణ్యం పాల్గొని డాక్టర్ కి దుస్సాలువ తో సత్కరించి అభినందనలు తెలియజేయడ మైనది. ఇంకా ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ విసి, బందరు ప్రముఖులు లంకెశెట్టి బాలాజీ, బండి రామకృష్ణ, ఎర్ర శ్రీనివాసరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పాల వ్యాను ను ఢీకొని వ్యక్తి మృతి...





**పెనుగంచిప్రోలు, మార్చి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లింగ గూడెం వెళ్లే రహదారిలో పాల వ్యానును బైక్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు ప్రకారం పెనుగంచిప్రోలు మండల పరిధిలోని లింగగూడెం గ్రామానికి చెందిన పులపాల పుల్లారావు (19) ఇంటి పనులు నిమిత్తం పెనుగంచిప్రోలు గ్రామానికి వచ్చి, తిరిగి వెళుతుండగా మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న పాల వ్యానును బలంగా ఢీకొన్న ఘటనలో పుల్లారావు స్థలంలోనే మృతి చెందాడు. అతనికి తల్లిదండ్రులతో పాటు సోదరుడు కూడా ఉన్నారని తెలిపారు, జరిగిన ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## నానపెట్టిన మెంతులు రోజూ తింటే ఏమౌతుంది?







రాత్రిపూట స్పూన్ మెంతులు నానపెట్టి ఉదయాన్నే పరగడుపున తింటే ఏమౌతుందో చూద్దాం.. మెంతులు ఆరోగ్యానికి ఎంత మంచిదో స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. మెంతులను మనం చాలా రకాల వంటల్లో వాడుతూ ఉంటాం. చాలా రకాల ఆయుర్వేద ప్రయోజనాలు కూడా ఈ మెంతుల్లో ఉన్నాయి. మరి, ఈ మెంతులను ప్రతిరోజూ నానపెట్టి.. ఒక స్పూన్ తీసుకోవడం వల్ల కలిగే ప్రయజనాలేంటో తెలుసుకుందాం.. మెంతుల్లో చాలా పోషకాలు ఉన్నాయి. ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం, జింక్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి.ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.రాత్రిపూట స్పూన్ మెంతులు నానపెట్టి ఉదయాన్నే పరగడుపున తింటే ఏమౌతుందో చూద్దాం.. రక్తంలో చక్కెరను నియంత్రించండి మెంతి గింజలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో చాలా సహాయపడతాయి. ఇది మధుమేహ రోగులకు దివ్యౌషధం కంటే తక్కువ కాదు. మీరు దీన్ని ప్రతిరోజూ నీటిలో నానబెట్టడం ద్వారా కూడా తినవచ్చు.

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది..** మెంతి గింజల్లో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.మీ బరువును నియంత్రించండి రోజువారీ నీటిలో నానబెట్టిన 1 చెంచా మెంతి గింజలను తినడం వల్ల బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే, దానిని మీ దినచర్యలో చేర్చుకోండి.

**చర్మం,జుట్టుకు ప్రయోజనకరమైనది..** మెంతి గింజలలో ఉండే పోషకాలు చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తాయి. ఇది చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. జుట్టు నల్లగా , మందంగా మారుతుంది.

**గుండెకు మేలు చేస్తుంది..** 1 చెంచా నానబెట్టిన మెంతి గింజలు తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది, ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి మీరు దీన్ని ప్రతిరోజూ కూడా తినవచ్చు.

**సంతానోత్పత్తిని పెంచుతుంది..**ప్రతిరోజూ 1 టీస్పూన్ నానబెట్టిన మెంతి గింజలు తినడం వల్ల సంతానోత్పత్తి పెరుగుతుంది. పునరుత్పత్తికి సంబంధించిన సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

**మహిళలకు మేలు చేస్తుంది..** మెంతి గింజలు మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇది పీరియడ్స్, మెనోపాజ్, గర్భధారణ, తల్లిపాలు ఇవ్వడం మొదలైన సమయంలో చాలా మేలు చేస్తుంది. మహిళల మొత్తం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.

## వంశీ ముక్కుపై గాయం. ఏం జరిగింది?



**విజయవాడ సెంట్రల్ ,మార్చి 27 (వార్తాప్రభ) :** వైసీపీలో అందగాళ్లంతా కూటమి సర్కారుకు టార్గెట్ గా మారుతున్నారంటూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మొన్న ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ను విజయవాడ జైలులో పరామర్శించిన తర్వాత జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యల మాటేమిటో గానీ.. దళిత యువకుడు కిడ్నాప్, బెదిరింపుల కేసులో అరెస్టై జైలులో కాలం వెళ్లదీస్తున్న వంశీ.. నెల తిరక్కుండానే పూర్తిగా ఫేడ్ అవుట్ అయిపోయారు. తాజాగా కోర్టు వాయిదాకు జైలు నుంచి బయటకు వచ్చిన వంశీ మరింత నీరసించినట్టుగా కనిపించారు. అంతేకాకుండా ఆయన ముక్కుపై ఓ గాయం కూడా కనిపించింది. ముక్కుపై భాగంలో ఏ మేర గాయం అయిందో తెలియదు గానీ.. దానిపై ఓ తెలుగు రంగ ఆయింట్ మెంట్ అయితే పూసుకున్నట్లుగా స్పష్టంగా కనిపించింది. జైలులో ఉంటున్న వంశీకి పెద్దగా పనులేమీ ఉండవు కదా. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యేగా ఉన్న ఆయనను భద్రతా కారణాల రీత్యా ఆయనను ప్రత్యేకంగా ఓ బ్యారక్ లో ఉంచారు. ఈ నేపథ్యంలో ఆయనపై జైలులో దాడి జరగడానికే ఆస్కారం లేదు. అయినా గానీ ఆయన ముక్కుపై ఆయింట్ మెంట్ కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. బయట తిరిగినంత కాలం ఆరోగ్యంగా కనిపించిన వంశీ.. జైలులోకి వెళ్లగానే తనకున్న అనారోగ్య సమస్యలన్నింటినీ ఆయన బయటపెట్టక తప్పలేదు. జైలులో ప్రత్యేక వసతుల కోసం పిటిషన్ వేసిన సందర్భంగా ఆయన తన అనారోగ్య సమస్యలను కోర్టు ముందు పెట్టారు. ఓ మోస్తరుగా ప్రత్యేక వసతులను కూడా పొందారు. అయినా గానీ.. ఆయన ముక్కుకు ఏమైందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## కేంద్రీయ విశ్వవిద్యాలయం నెంబర్..1 విద్యార్థుల ఘనత

● జర్మన్ బాషా ఎఫ్.ఐ.టి-1 పరీక్షలో 100% విజయం









**విజయవాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** కేంద్రీ య విద్యాలయ నెం.1 లో 7 , 8 , 9 వ తరగతి చదివే విద్యార్థులు గోథే ఇనిస్టిట్యూట్, చెన్నై వారు నిర్వహించిన ఎఫ్.ఐ.టి.౧1 జర్మన్ భాషా పరీక్ష లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారని కేంద్రీయ విశ్వవిద్యాలయం నెంబర్ 1 ప్రిన్సిపాల్ యస్.ఆదిశేషు శర్మ ఓ ప్రకటన లో తెలిపారు. ఇటీవల చెన్నై కి చెందిన గోథే ఇన్స్టిట్యూట్ వారు జర్మన్ భాష లో నిర్వహించిన ఎఫ్.ఐ.టి. - 1 విద్యాలయం నుండి .పరీక్షకు హాజరైన 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100% విజయాన్ని నమోద చెయ్యటం తో వారికి సర్టిఫికేట్ లు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యస్.ఆదిశేషు శర్మ మాట్లాడుతూ ఈ గొప్ప విజయానికి విద్యార్థుల కృషి తో పాటు జర్మన్ భాషా ఉపాధ్యాయురాలు కారుమంచి రత్న స్వరాజ్ విద్యార్థులను విజయానికి నడిపించడంలో కీలకపాత్ర వహించారని తెలిపారు జర్మన్ భాషా ప్రావిణ్యాన్ని పరీక్షించే ఎఫ్.ఐ.టి.-1 పరీక్ష ఒక ప్రతిష్టాత్మకమైన సర్టిఫికేషన్, ఇది విద్యార్థుల వారి ఉన్నత విద్యా ప్రస్థానానికి ఎంతో మేలు చేస్తుందని. ప్రిన్సిపాల్ ఎస్. ఆదిశేష శర్మ తెలిపారు.. ఈ ఫలితాల పై హర్షం వ్యక్తం చేస్తూ, ఉత్తీర్ణులైన విద్యార్థులను అలాగే పాఠశాలలో జర్మన్ బాషా అధ్యాప కురాలు రత్న స్వరాజ్ ను అభినందించారు. ఈ గొప్ప విజయం కేంద్రీ య విశ్వవిద్యాలయం నెం.1 ప్రతిభకు నిదర్శనం కాగా, విద్యార్థులు తమ విశిష్ట ప్రతిభతో పాఠశాలకి గొప్ప పేరు తీసుకువచ్చారని తెలిపారు.... పాఠశాల లో ప్రతి ఒక్క విద్యార్థి జర్మన్ బాషా భోదన ను ఉపయోగించుకోవాలని కోరారు.

## ఉత్తమ యన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారులకు, ఉత్తమ వాలంటీర్ లకు పురస్కారాల ప్రధానోత్సవం





**గుంటూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం జాతీయ సేవా పథక విభాగం వారి ఆధ్వర్యంలో ఈరోజు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు సంబందించి ప్రోగ్రాం అధికారుల మీటింగ్ మరియు యూనివర్సిటీ పరిధిలో ఉత్తమ యన్ యస్ యస్ అధికారులు & ఉత్తమ యన్ యస్ యస్ వాలెంటర్స్ పురస్కారాలు (2023-2024) సంవత్సరానికి సంబంధించి ఇవ్వడం జరిగిందని యూనివర్సిటీ యన్ యస్ యస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి దివ్యతేజోమూర్తి తెలియచేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె గంగాధర్ గారు విచ్చేశారు. కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 ను దృష్టిలో ఉంచుకుని జాతీయ సేవా పథకం ముందుండాలని చెప్పారు. సమాజసేవలో యన్ యస్ యస్ విభాగం ఎల్లప్పుడూ ముందే ఉంటుందని, దేశాభివృద్ధిలో వీరి పాత్ర చాలా కీలకం గా ఉంటుందని చెప్పారు. అదే విదంగా ప్రకృతి ని కాపాడటంలో భాగంగా ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటడం, ప్రభుత్వ వైద్యశాలలో పేదలకు సహాయం చేయటం, దత్తత గ్రామాలలో మెడికల్ క్యాంపులు, స్వచ్ఛ భారత్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం వంటి చక్కని కార్యక్రమాలు చేయడంలో యన్ యస్ యస్ విభాగం బాధ్యత చాలా గొప్పదని పేర్కొన్నారు.ప్రతి ఒక్క యన్ యస్ యస్ వాలెంటర్ ఇది నా బాధ్యత అనే భావాన్ని కలిగి, మన దేశానికి నేనేమి ఇచ్చాను అనేవిదంగా సేవ చేయాలని చెప్పారు. ఉత్తమ యన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ డి. రాహుల్ (జె కె సి )కళాశాల- గుంటూరు, శ్రీమతి యమ్ సంతోషి కుమారి (ప్రభుత్వ మహిళా కళాశాల- గుంటూరు ), శ్రీమతి కె రాణి(సైంటెన్స్ మహిళా కళాశాల (నరసరావుపేట ), శ్రీ టి రాజేంద్ర బాబు యస్ యస్ ఏ యన్ డిగ్రీ కళాశాల (ఒంగోలు ),డాక్టర్ డి శ్రీనివాస రావు, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ సైన్స్ (నాగార్జున యూనివర్సిటీ ), శ్రీమతి కె కృష్ణ కుమారి బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల, ( బాపట్ల ), వారికి,ఉత్తమ యన్ యస్ యస్ వాలెంటర్స్ పి స్వాతి ( టి జె పి యస్ కళాశాల ( గుంటూరు ), రిత్విక్ (హిందూ కళాశాల (గుంటూరు ), యస్ రేవంత్ సాయి, బి దివ్య శ్రీ, పి రితేష్ చంద్ర నిర్మల ఫాంసి కళాశాల (మంగళగిరి ), యమ్ శిరీష ( ఆర్కిటర్చర్ & ప్లానింగ్,యూనివర్సిటీ ) విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ కె రత్న షీలా మణి (రెక్టార్ ), ప్రొఫెసర్ జి సింహాచలం ( రిజిస్ట్రార్ ), ప్రొఫెసర్ ఆర్ వి యస్ యస్ యన్ రవి కుమార్ ( ఓ యస్ డి, యూనివర్సిటీ ),ప్రొఫెసర్ కె వీరయ్య ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ సైన్స్, ప్రొఫెసర్ యమ్ సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ & లా, ప్రొఫెసర్ పి పి యస్ పాల్ కుమార్, ప్రిన్సిపాల్ కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యూకేషన్, ప్రొఫెసర్ బి సిద్దయ్య, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజి, ప్రొఫెసర్ ఏ ప్రమీల రాణి, ప్రిన్సిపాల్ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మాటికల్ సైన్స్, డాక్టర్ జె వి సుధీర్ కుమార్( గుంటూరు జిల్లా యన్ యస్ యస్ కార్యక్రమ నిర్వహణ అధికారి) మరియు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల యన్ యస్ యస్ అధికారులు, యూనివర్సిటీ యన్ యస్ యస్ సిబ్బంది పాల్గొన్నారు

## కట్టుబడిపాలెం ఉప సర్పంచ్ గా వెంకటేశ్వరావు ఏకగ్రీవ ఎన్నిక

● ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాసరావు

● ధ్రువీకరణ పత్రాన్ని బాణావతు కు అందించిన ప్రిసైడింగ్ అధికారి



**జి.కొండూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** మండలంలోని కట్టుబడిపాలెం గ్రామ ఉపసర్పంచ్ గా బాణావతు వెంకటేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారిగా ఉన్న మండల ఈఓపిఆర్ అండ్ ఆర్ డి శ్రీనివాసరావు మార్చి 27వ తేదీ గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన 10 మంది వార్డు సభ్యులు గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యుడుగా ఉన్న బాణావతు వెంకటేశ్వర రావు ని గ్రామ ఉపసర్పంచ్ గా ఉండేందుకు ఏకగ్రీవంగా ఆమోదించారు.దీంతో ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి బాణావతు వెంకటేశ్వరరావు ని ఉపసర్పంచ్ గా ధ్రువీకరించారు. ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వరరావుని గ్రామ సర్పంచ్ దొంతాల సత్యవతి, గ్రామపంచాయతీ కార్యదర్శి ఐ.రామచంద్రరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్ద ఆవుటపల్లి ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

ఉప సర్పంచ్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైన మరీదు ఉషారాణి



**గన్నవరం, మార్చి 27 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎన్నిక ప్రిసైడింగ్ అధికారి టీ.వీ.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజు అనగా గురువారం ఉదయం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉప సర్పంచ్ పదవులకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం వారు ఇచ్చిన ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలంలోని పెద్ద ఆవుటపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ప్రిసైడింగ్ అధికారి టీ.వీ.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించారు. పెద్ద ఆవుటపల్లి ఉప సర్పంచ్ గా 8వ వార్డు సభ్యురాలు అయిన మరీద్ ఉషారాణి (టిడిపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన మరీదు ఉషారాణికి ప్రిసైడింగ్ అధికారి టి.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఆళ్ల హనోక్, గన్నవరం ఎంపీటీసీ సభ్యులు పడమట రంగారావు, పెద్ద ఆవుటపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు మున్నా రామకృష్ణ, కుందేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డా. కొల్లూరి కి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు



**పెడన,మార్చి 27 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరొక అరుదైన గౌరవం దక్కింది. డా. కొల్లూరి నిస్వార్ధ సేవలకు భారతదేశ స్వాతంత్ర సమరయోధులు సుప్రీం కమాండర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ ఆర్మీ (ఐ ఎన్ ఏ) (ఆజాద్ హింద్ ఫౌజ్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికయ్యారు.ఈ అవార్డును దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖ రత్న కళా పరిషత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 31న విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న జాతీయ రత్న ఉగాది పురస్కారములు కార్యక్రమంలో ఈ అవార్డును నిర్వాహకులు డా. కొల్లూరికి అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరికి అభినందనలు తెలియజేశారు.

## మన ఊరి పిల్లలు మన ఊరి బడిలోనే




**పోడూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** పోడూరు మండలం చింతలగరువు మం.ప.ప్రా పాఠశాల ఆవాస ప్రాంతంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలంటూ గ్రామంలో ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్ పర్యవేక్షణలో ప్రజా ప్రతినిధులు యస్ యం సి సభ్యులతో కలిసి గురువారం ప్రదర్శన నిర్వహించారు. మన ఊరి పిల్లలు మన ఊరి బడిలోనే అంటూ, పాఠశాల ప్రత్యేకతలను, సౌకర్యాలను తెలిపే ప్లకార్డులతో నినాదాలు చేస్తూ తల్లిదండ్రులకు అవగాహన చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్ గ్రామ నాయకుడు శ్రీ శీలం వాసు, ఉపాధ్యాయుడు వీరవల్లి బాలాజీ, యస్ యం సి చైర్మన్ శ్రీ బొంతు వీరాంజనేయులు, మరియు యస్ యం సి సభ్యులు గుడాల ఈశ్వరి, గెద్దాడ దేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దోచుకునే మీ సేవ కేంద్రాలపై చర్యలు తీసుకోండి!!

- ప్రభుత్వ పథకాల అప్లికేషన్లకు అదనపు వసూల్
- పర్మిషన్ ఒకచోట నిర్వహణ మరోచోట
- బీఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**దోచుకునే మీ సేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం రామగుండం తహశీల్దారుకు బీఆర్ఎస్ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. మీసేవ కేంద్రం నిర్వాహకులు ప్రభుత్వ పథకాల అప్లికేషన్లకు, వివిధ సర్టిఫికెట్ల ధరఖాస్తులకు అదనపు రుసుము వసూల్ చేస్తున్నట్లు విజ్ఞప్తి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. పర్మిషన్ ఒకచోట నిర్వహణ మరోచోట చేస్తున్న మీసేవ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని లైసెన్సు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ అభివృద్ధిలో ఆర్.ఎఫ్.సి.ఎల్. ప్రధాన పాత్ర!!

**సరసమైన ధరలకు సకాలంలో యూరియా అందించడమే లక్ష్యం**
**400వ యూరియా రవాణా గూడ్స్ రైలు ప్రారంభం**
**ఆర్.ఎఫ్.సి.ఎల్. చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**వ్యవసాయ అభివృద్ధిలో ఆర్.ఎఫ్.సి.ఎల్. ప్రధాన పాత్ర పోషిస్తున్నదని ఆ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి 400వ యూరియా రవాణా గూడ్స్ రైలు ప్రారంభం చేశారు సిజిఎం. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..... దేశంలోని, రాష్ట్రంలోని రైతులకు సరసమైన ధరలకు సకాలంలో యూరియా అందించడమే కంపెనీ లక్ష్యం అని తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరంలో 11.7 లక్షల మెట్రిక్ టన్నుల వేపపూతతో కూడిన యూరియాను ఉత్పత్తి చేసి వివిధ ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. మేక్ ఇన్ ఇండియా చొరవతో పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర రామగుండం ఎరువుల కర్మాగారం పోషిస్తుండడం గర్వకారణమని తెలిపారు. ఉద్యోగులు, అధికారులు, కార్మికుల సమిష్టి కృషితో లక్ష్యసాధన దిశగా యూరియా ఉత్పత్తి అవుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు.

# ఇల్లందు బార్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కాంపల్లి ఉమామహేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇల్లందు: తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు 2025 26 సంవత్సరానికి గాను ఎన్నికలు హోరాహోరీగా జరిగినవి. ముఖ్యంగా బార్ అధ్యక్షుడు త్రీముఖ పోటీలో నెలకొంది. ఈ పోటీలో కాంపెల్లి ఉమామహేశ్వరరావు అధ్యక్షుడిగా , ప్రధాన కార్యదర్శిగా కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడిగా ఎస్.కె ఎండి కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్ నవీన్ కుమార్, కోశాధికారిగా మూడు వినోద్ గెలుపొందినారు. గెలుపొందిన అభ్యర్థులకు వారికి గెలుపుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ కోర్టు ఆవరణలో మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, వారు బార్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపినారు. ఎన్నికలు అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావుకేశ వరావు, దంతాల ఆనంద్ వ్యవహరించినారు.

# బీసీ హాస్టల్ విద్యార్థి దుర్మరణం బాధాకరం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి : మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు బీసీ హాస్టల్ విద్యార్థి కిశోర్ చెరువులో పడి దుర్మరణం పాలవ్వడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతిపై విచారకరమని ఆవేదన వ్యక్తంచేస్తూ, విద్యార్థులపై పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామానికి చెందిన బి.కిశోర్ గుంటూరుకు చెందిన వట్టి చెరుకూరు బీసీ హాస్టల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడన్నారు. ప్రమాదవశాత్తు గురువారం ఉదయం చెరువులో పడి కిశోర్ దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే మృతుడి తల్లిదండ్రులకు సమాచారమందించామన్నారు. హాస్టల్ విద్యార్థుల కదలికలపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం వహించిన వార్డెన్ శారదా రాణిని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. చేతికందికొచ్చిన కొడుకు మృతి చెందడం బాధాకరమని, మృతుడి తల్లిదండ్రుల కడుపుకోత వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి సవిత తన ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు





**మల్కాజ్ గిరి :మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి వెంకన్న సమక్షం లో లెక్కించగా 2,42,230( రెండు లక్షల నలభై రెండువేల రెండు వందల ముప్పై రూపాయలు మాత్రమే) 43రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధాకర్ ఆలయ, మాజీ ధర్మ కర్తలు , గణేష్(కన్న) రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , హేమంత్ కుమార్, వి.రవీంద్ర రెడ్డి, పద్మావతి గౌడ్ , అనిత యాదవ్, మల్కాజ్ గిరి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సత్యనారాయణ భక్తులు సురేష్ కుమార్ సింగ్ సూర్య కుమారి, రాధ, మల్లాది రామకృష్ణ, టి మధుసూదన్ రావు, కె .వి. ఎస్ ప్రసాద్ , గిరిధర్ రావ్, వరలక్ష్మి గుప్తా , సుధాదేశాయి, తదితర భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే!!

● గరిష్ట ఫలితాల సాధన లక్ష్యం ● పిల్లల శారీరక, మేధో వికాసం కోసం కృషి ● ప్రైవేటు వద్దు అంగన్వాడీ ముద్దు ● అంగన్వాడీ కార్యకర్తలు రజిత, మమత





**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగరపాలక సంస్థ 38వ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ వన్, సంజీవ్ నగర్ టూ అంగన్వాడి కేంద్రాలలో గురువారం పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య( ఎర్లీ చైల్డ్ హుడ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్) దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి విచ్చేసిన తల్లిదండ్రులకు చిన్నారుల ప్రతిభను గురించి అంగన్వాడీ కార్యకర్త రజిత క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రజిత మాట్లాడుతూ 2030 సంవత్సరం నాటికి దేశవ్యాప్తంగా నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య, పిల్లల సమగ్ర అభివృద్ధి, సంరక్షణ అందరికీ సాధ్యమైనంత తొందరగా అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. తద్వారా చిన్నారులు ఒకటవ తరగతిలో చేరేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. అన్ని అభివృద్ధి క్షేత్రాలతో గరిష్ట ఫలితాలను సాధించడమే పూర్వ బాల్య దశ సంరక్షణ, విద్య( ఈసీసీఈ) యొక్క సమగ్ర లక్ష్యం అన్నారు. పిల్లల శారీరక, మేధో వికాసం, భాష నేర్చుకునే రీతులు, బడికి సంసిద్ధత వంటి అభివృద్ధి అంశాలపై తల్లులకు అవగాహన కల్పిస్తూ వారి పిల్లలు అభివృద్ధి పరిధిలోని అంశాలను ఎంతవరకు చేరుకోగలిగారు అన్నది వివరిస్తూ సంబంధిత అభివృద్ధి కార్డును తల్లులకు అందించామన్నారు. ప్రైవేట్ వద్దు అంగన్వాడీ ముద్దు అనే నినాదం చేసినట్లు తెలిపారు.

# ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లాభాల పేరిట ఎర!!

● రూ.57 లక్షలకు పైగా కాజేసిన సైబర్ ● చీటర్ ఏకనాథుని పట్టుకున్న సైబర్ క్రైమ్ ● అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, వ్యక్తులను నమ్మవద్దు ● రామగుండం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. ఎం.వెంకటరమణ




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లాభాల పేరిట ఎర వేసి గోదావరిఖని ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుంచి రూ.57 లక్షలకు పైగా కాజేసిన సైబర్ దొంగను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్లు రామగుండం సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. ఎం.వెంకటరమణ ప్రకటనలో వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర, అహల్య నగర్ ప్రాంతానికి చెందిన నవనాథ్ ఏకనాథ్ షెల్కే అనే 20 సంవత్సరాల వ్యక్తి జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు వివరాలు తెలిపారు. అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, వ్యక్తులను నమ్మవద్దు అని ప్రజలకు సూచనలు చేశారు. సైబర్ మోసానికి గురైతే( సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ ) వెంటనే 1930కి కాల్ చేయాలని కోరారు.

# రంజాన్ పండుగ ముస్లిం సోదరుల జీవితాల్లో సుఖ సంతోషాలనివ్వాలి

**-శాసనసభ్యులు అరికపూడి గాంధీ అభిలాష**



**శేరిలింగంపల్లి,మార్చి 27 (వార్తాప్రభ):**పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీ లో సీనియర్ నాయకులు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు,దైవ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని, అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని,రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పీఏసి చైర్మన్ గాంధీ అభిలషించారు.రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం,సంస్కారం అలవడు తుందని ,మతసామరస్యానికి ప్రతీక,అందరూ కల్సి ఉండాలని,అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి,సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు,ముస్లిం సోదరులు,మహిళ సోదరీమణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే ఇల్లు నిర్మించుకున్నాం



**మల్కాజ్ గిరి : మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్కాజ్ గిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ చిన్మయి మార్గులో తాము జిహెచ్ఎంసి నుంచి అన్ని అనుమతులు తీసుకొని నిబంధనల మేరకే బిల్లు నిర్మించుకున్నామని కాలనీ వాసులు స్పష్టం చేశారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాలనీకి చెందిన ఒకరిద్దరూ ఇల్లు రోడ్లను ఆక్రమించి నిర్మించామని పేర్కొంటూ హైడ్రాకు ఫిర్యాదు చేసి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయ్యారు. ఈ విషయమై మేము కోర్టు అనుమతి నిర్ణయం మేరకు నడుచుకుంటామని స్పష్టం చేశారు. వారి స్వప్రయోజనాల కోసం మమ్మల్ని ఇబ్బంది పెట్టడం తగదని అన్నారు. సమావేశంలో దీన్ దయాల్, శ్రీధర్ యువరాజ్ రమేష్ శ్రీకాంత్, అభినయ్, క్లైమేట్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

# ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాం!!

**25వ డివిజనులో ఉచిత వైద్య శిబిరం**
**ప్రజలారా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం**
**మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజల సంక్షేమం కోసం పాటుపడతాం అని రామగుండం నగరపాలక సంస్థ 25వ డివిజన్ మాజీ కార్పోరేటర్ నగునూరి సుమలత రాజు అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని ప్రజలకు సూచించారు. బిపి, షుగర్, గుండె స్కానింగ్ తదితర పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. డాక్టర్ల సూచనలు, సలహాలు తప్పక పాటించి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు.

# విద్యార్థులకు చదువుతో పాటు సేవాగుణం అవసరం!!

**ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం సమాజ సేవ**
**ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా**




**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 27 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థులకు చదువుతో పాటు సేవాగుణం అవసరం అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు విఠల్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వారం రోజుల ప్రత్యేక క్యాంప్ సందర్భంగా నాలుగవ రోజు ప్రహరీ గోడను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సరి చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ..... ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం సమాజ సేవ అని తెలిపారు. ప్రత్యేక క్యాంపు సందర్భంగా తమ పాఠశాలను ఎన్నుకొని పచ్చదనం పరిశుభ్రత నిర్వహిస్తున్న వాలంటీర్లను, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్లను మండల పరిషత్ పాఠశాల హెడ్ మాస్టర్ కొమ్ము సమ్మయ్య ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, డాక్టర్ నరేష్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సురేష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుబ్బారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యం వెలికి తీసేందుకు టెక్నికల్ ఫేస్ట్

**ఘనంగా అకిట్స్ ప్రజ్ఞాన్ టూ కె 25**
**స్కిట్లతో ఆకట్టుకున్న జబర్దస్త్ టీమ్**
**అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందు కు టెక్నికల్ ఫేస్ట్ ఎంతో గానో దోహదపడతాయని చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేపలగడ్డ నందు గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం నాడు ఆకిట్స్ ప్రజ్ఞాన్ టూ కే 25 రెండు రోజుల నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫేస్ట్, యాన్యువల్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రెండు రోజులు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, షార్ట్ ఫిలిమ్స్, ప్రాజెక్ట్ ఎక్స్పో టెక్నికల్ క్విజ్ కార్యక్రమాల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. చివరి రోజు కార్యక్రమానికి కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వరావు, ప్రిన్సిపాల్ దయాకర్లతో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. జబర్దస్త్ భాస్కర్, ఫైమా, నరేష్ లు చేసిన స్కిట్ లు విద్యార్థుల ను ఎంతగానో అకట్టుకున్నాయి. వారి స్కిట్ ల పట్ల విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిమిక్రీ రమేష్ చేసిన సందేశాత్మక పాటలు, మిమిక్రి ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ తమ కళాశాల ద్వారా మరిన్ని కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తామని వారికి రానున్న రోజుల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తున్నామని ఇటువంటి కార్యక్రమాల ద్వారా మట్టిలో దాగున్న మాణిక్యాలు బయటకు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, సైదయ్య, కన్వీనర్ శ్రీకాంత్,డీన్ అకాడమిక్స్ బాబురావు,లకపతి,కో కన్వీనర్ మునీర్, కృష్ణ మోహన్,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జెట్టి శ్రీనివాస్,హెచ్వోడీలు రవికిరణ్,వినోద్, సురేష్, అంబికా తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## అమెరికా యుద్ధ ప్రణాళికలు మామూలుగా లేవుగా!

యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా జరిపిన దాడులకు సంబంధించిన రహస్య యుద్ధ ప్రణాళికలు బయటపడ్డాయి. మార్చి 15న జరిగిన ఈ దాడులకు సంబంధించిన కీలక వివరాలను 'అట్లాంటిక్' అనే పత్రిక తాజాగా వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ ఏర్పాటు చేసిన 'సిగ్నల్ గ్రూప్' నుండి ఈ ప్రణాళికలు లీక్ అయినట్లు తెలుస్తోంది.ఈ గ్రూప్ చాటింగ్ యొక్క స్క్రీన్ షాట్లను అట్లాంటిక్ పత్రిక ప్రచురించింది. వీటిలో యెమెన్‌పై దాడులకు సంబంధించిన ప్రణాళికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. యుద్ధ విమానాలు బయలుదేరినప్పటి నుండి దాడులు ముగిసే వరకు జరిగిన ప్రతి అప్‌డేట్‌ను ఈ గ్రూప్‌లో పోస్ట్ చేశారు.ట్రంప్ ఆదేశాల మేరకు యెమెన్‌లోని హూతీ తిరుగుబాటుదారులకు బలమైన సంకేతాలు పంపాలని నిర్ణయించిన తర్వాత ఈ దాడులకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి జాతీయ భద్రతా సలహాదారుడు మైక్ వాల్జ్ 'సిగ్నల్ యాప్'లో రక్షణ మంత్రి పీట్ హెగ్సే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో సహా 19 మందిని చేర్చారు. అయితే పొరపాటున అట్లాంటిక్ ఎడిటర్ జెఫ్రీ గోల్డ్‌బెర్గ్ కూడా ఈ గ్రూప్‌లో సభ్యుడిగా ఉండిపోయారు. ఈ గ్రూప్‌లోని మెసేజ్‌లు వారం తర్వాత స్వయంచాలకంగా తొలగిపోయేలా సెట్టింగ్‌లు మార్చబడ్డాయి.ఈ గ్రూప్ హూతీ తిరుగుబాటుదారులపై దాడులకు సంబంధించి సమన్వయం చేస్తుందని మార్చి 13న వాల్జ్ ఈ గ్రూప్‌లో మెసేజ్ చేశారు. ఈ క్రమంలో గ్రూప్‌లోని ఉన్నతాధికారులు వారి ఉత్తమ ఉద్యోగులకు ఈ సమన్వయ బాధ్యతలు అప్పగించాలని ఆయన కోరారు. అనంతరం విదేశాంగ మంత్రి, ఉపాధ్యక్షుడు, డీఎన్ఐ, సీఐఏ డైరెక్టర్‌తో సహా పలువురు తమ ప్రతినిధుల పేర్లను తెలియజేశారు.అధ్యక్షుడి సూచనల మేరకు మీ అభిప్రాయాలను ఉదయానికల్లా హైసైడ్ ఇన్‌బాక్స్‌లలో (అమెరికా ప్రభుత్వ అధికారుల ఈమెయిల్ ఖాతాలు) ఉంచాలని వాల్జ్ సూచించారు.ఈ దాడులకు సంబంధించి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కొన్ని హెచ్చరికలు చేశారు. "నేను ఆ రోజు మిషిగాన్‌కు వెళుతున్నాను. మనం తప్పు చేస్తున్నామని నాకు అనిపిస్తోంది. సూయజ్ కాలువ మార్గంలో అమెరికాకు చెందిన 3 శాతం వాణిజ్యం జరుగుతుంది. అదే సమయంలో ఐరోపాకు చెందిన 40 శాతం వ్యాపారం ఈ మార్గంలోనే సాగుతుంది. ఇది ఎందుకు అవసరమో ప్రజలు అర్థం చేసుకోకపోయినా ప్రమాదమే. అధ్యక్షుడు చెప్పినట్లు వారికి (హూతీలకు) ఒక సందేశం పంపడం మంచిదే. కానీ, ఇది ఎంత అస్థిరతకు దారి తీస్తుందో చూడాలి. సమీప భవిష్యత్తులో చమురు ధరలు పెరగవచ్చు" అని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత మిగిలిన వారు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.మార్చి 15న ఉదయం 11:44 గంటలకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పీట్ హెగ్సే పోస్ట్ చేశారు. దాడులు ప్రారంభించబోతున్నట్లు సెంట్‌కామ్ ధృవీకరించిందని ఆయన గ్రూప్‌లో తెలిపారు. ఆ తర్వాత ఎఫ్-18 యుద్ధ విమానాలు దాడి ప్రారంభించాయని, కొన్ని నిమిషాల తర్వాత ఎంక్యూ-9 డ్రోన్లు రంగంలోకి దిగాయని హెగ్సే గ్రూప్ సభ్యులకు తెలియజేశారు.ఈ సందర్భంగా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను ఉద్దేశించి "భవనం కూలింది" అని మెసేజ్ పెట్టారు. దీనికి వాన్స్ "ఏమిటి?" అని ప్రశ్నించారు. వాల్జ్ స్పందిస్తూ, "వారి (హూతీల) అత్యున్నత క్షిపణి నిపుణుడు ఇప్పుడే తన గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లోకి వెళ్లాడు. వెంటనే మనం ఆ భవనంపై దాడి చేశాం. అది కూలిపోయింది" అని వివరించారు. దీనికి వాన్స్ "అద్భుతం" అని స్పందించారు. మిగిలిన సభ్యులకు కూడా అభినందనలు తెలిపారు. మరిన్ని దాడులు జరుగుతాయని హెగ్సే గ్రూప్‌లోని సభ్యులకు తెలియజేశారు.ఈ లీకైన యుద్ధ ప్రణాళికలు అమెరికా సైనిక చర్యల యొక్క రహస్య స్వభావాన్ని.. అంతర్జాతీయంగా దాని ప్రభావాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

## పాతబస్తీ శ్రీ విజయేశ్వర స్వామి వారి దేవస్థానానికి చెందిన 9 షాపుల ఏప్రిల్ 2 న బహిరంగ వేలం

**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పాతబస్తీలో ఉన్న శ్రీ విజయేశ్వర స్వామి దేవస్థానం కి చెందిన 9 షాపుల కు ఏప్రిల్ 2 న బహిరంగ వేలం జరుగనుంది. ఆ 9 షాపులను అద్దెకిచ్చేందుకు ఏప్రిల్ రెండో తేదీన ఉదయం 10 గంటలకు దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో కే వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఇటీవల షాపుల బహిరంగ వేలం నిర్వహించగా దేవస్థానం వారు నిర్ణయించిన (ఆశించిన) అద్దెకు ఎవ్వరూ ముందుకు రాని విషయం తెల్సిందే. ఐతే దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీ అధికారి సృజన్ పర్యవేక్షణలో ఈ వేలంపాట నిర్వహిస్తామన్నారు. షాపుల అద్దెకు కావలసినవారు దేవస్థానం కార్యాలయంలో పూర్తి వివరాలను తెలుసుకొని డిపాజిట్ చెల్లించి ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఈవో వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## టీచర్ సందేశం



గుండెల్లో ధైర్యము
ఉండాలి దృఢంగా
దేశానికి ప్రాణము
పెట్టాలి పణంగా
దేశభక్తి గొప్పది
చాటాలి అనిశము
క్షమాగుణము మంచిది
చూపాలి ప్రతిదినము
సత్యానికి సాక్షిగా
బ్రతకాలి గొప్పగా
నైతిక విలువలతో
మసలాలి స్ఫూర్తిగా
మంచికి వారధిగా
బలమైన సారథిగా
అవనిలో అందరికి
నిలవాలి మాదిరిగా

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు

## గుంటూరు కిమ్స్ శిఖర హాస్పిటల్ లో సంక్లిష్టమైన స్ట్రోక్ కేసుకు విజయవంతంగా చికిత్స



**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కిమ్స్ శిఖర హాస్పిటల్, గుంటూరులో అధునాతన న్యూరోవాస్కులర్ విభాగం మరోసారి సంక్లిష్టమైన స్ట్రోక్ కేసును విజయవంతంగా నిర్వహించారు.76 సంవత్సరాల వ్యక్తి స్ట్రోక్ కు చికిత్స తీసుకుంటున్నప్పటికీ కుడివైపు శరీర భాగం తరచూ బలహీనతకు గురి కావడంతో పాటు ఇబ్బందులకు గురవుతున్నడంతో కిమ్స్ శిఖర హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి నేతత్వంలో పరీక్షలు నిర్వహించి మెదడుకు రక్తాన్ని సరఫరా చేసి కరోటిడ్ ధమనులలో (కొవ్వు) కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు పేరుకుపోవడం ( కరోటిడ్ ధమని వ్యాధి) గుర్తించారు. న్యూరో సర్జన్ డాక్టర్ లక్ష్మణరావు నేతృత్వంలో బ్రెయిన్ ఆంజియోగ్రామ్ నిర్వహించి మెదడులో రక్తనాళం కూడా బలహీన పడి ఉబ్బినట్లు, బుడగల లాంటి పరిస్థితి ఉన్నట్లు గుర్తించారు. దీంతో రోగికి చికిత్స అందించడం క్లిష్టతరంగా మారింది. డ్యూయల్ ఆంటీ ప్లేట్లెట్ తెరిఫీని ఉపయోగించి రోగికి చికిత్స అందించాలని నిర్ణయించారు. ఈ పద్ధతిలో ప్రమాదాలు, ప్రయోజనాలు క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాత న్యూరో ఇంటర్వెన్షనల్ స్పెషలిస్ట్ డాక్టర్ వివేక్, ఏకకాలంలో కరోటేడ్ ఆర్ట్ స్టెంటింగ్ మరియు అన్యురిజం కాయిలింగ్ విధానాన్ని నిర్వహించారు. ఇది రోగి పరిస్థితిని మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడింది. ప్రక్రియ తర్వాత రోగి స్థిరంగా ఉండటంతో పాటు రోగిని ప్రభావితం చేసే ఫోకల్ వీక్నెస్ న్యూరోలాజికల్ సమస్యలు లేకపోవడాన్ని గుర్తించారు. ఈ కేసులో మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల( ధమనుల) పనితీరు అంచనా వేయడం, ఇతరత్రా ప్రమాద కారకాలను తెలుసుకోవడం జరిగింది. కిమ్స్ శిఖర హాస్పిటల్ లో మల్టీ స్పెషాలిటీ విభాగాల పర్యవేక్షణలో నిపుణులైన డాక్టర్ల బృందం ఆధునిక సాంకేతిక వైద్య విధానాన్ని అందిపుచ్చుకొని కేసును విజయవంతంగా నిర్వహించారని సి ఓ ఓ సుధాకర్ జాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ మెడిసిన్ రాజశేఖర్ మాలెంపాటి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలనే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్





**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పారదర్శక పాలన అందించడమేఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నుంచి సుమారు రూ 42,41,628 లక్షల నిధులు మంజూరయ్యాయి.ఇందుకు సంబంధించిన చెక్కులను భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు, కూటమి నాయకులతో కలిసి అడ్డూరి శ్రీరామ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసి పేదల జీవితాలతో చెలగాటం ఆడారన్నారు.కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించుకుంటున్న నిరుపేదలకు ఈ సీఎంఆర్ఎఫ్ ఎంతో ఊరట కలిగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయ్యే ఆర్థిక సాయం పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలనను అందిస్తూ ఆన్ లైన్ లోనే దరఖాస్తులు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు స్టేటస్ తెలుసుకునేలా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ఇప్పటివరకు పశ్చిమ నియోజకవర్గంలో 109 మంది లబ్ధిదారులకు రికార్డు స్థాయిలో సుమారుగా 1 కోటి రూపాయల చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు.పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.చెక్కులు అందుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు యేదుపాటి రామయ్య, శివాజీ ముదిరాజ్, గుర్రంకొండ, ధీటి ప్రభుదాస్, కొప్పుల గంగాధర్, సోంపాక చినబాబు, ప్రదీప్ రాజ్, కొమరకిరణ్, మామిడి భాస్కర్, నెలకుర్తి వెంకటరావు, షేక్ సుభాని, పీవీ చిన్న సుబ్బయ్య, వై విశ్వేశ్వరరావు, దేవిన హరిప్రసాద్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, రుద్రపాటి వెంకటేష్, కొనికి కొండయ్య, పల్లె పోగు ప్రసాద్, నున్న కృష్ణ, దొడ్ల రాజా, హనుమంతు, పిట్టల సాంబశివరావు, దొనపాటి కృష్ణారెడ్డి, పితాని పద్మ, ఒమ్మి అన్నపూర్ణ, రౌతు రమ్యప్రియ, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రహిత జిల్లాగా మొదటి స్థానంలో ఉండాలి

### - ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలిపట్నం మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వచ్చే మే నెల 1 వ తేదీ నాటికి కృష్ణా జిల్లాను మొట్టమొదటి నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 – నాటు సారా నిర్మూలన కార్యక్రమం పై జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా పై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించడానికి నవోదయం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన సదస్సులు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి నాటు సారా వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ఆర్థిక దుష్ప్రభావాలను వివరించడంలో సహాయం అందించడమే కాకుండా నాటు సారాను సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచి నాటు సారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్, పోలీసు, రెవెన్యూ అధికారులు అందరూ కలిసికట్టుగా కృషిచేసి వచ్చే మే నెల ఒకటో తేదీ నాటికి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 2016లో నవోదయం చేపట్టినప్పుడు ఎక్సైజ్ మంత్రిగా తాను 13 జిల్లాలకు గాను 11 జిల్లాలను నాటు సారా రహిత జిల్లాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. తదుపరి ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఎన్ఫోర్స్మెంట్ లేదని, రాష్ట్రం ఆదాయం లేక బాగా నష్టపోయిందన్నారు. ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. 2019 మొదట్లో తెలంగాణకు మనకు ఎక్సైజ్ ఆదాయంలో 4 వేల కోట్ల రూపాయల తేడా ఉండేదని, అదే 2024 లో చూస్తే 40 వేల కోట్ల రూపాయల తేడా ఉందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖలో అధికారులు సిబ్బందిచే నిర్మాణాత్మకంగా పనిచేయిస్తున్నామన్నారు. నాటు సారా తయారీలో మురికి కుంటల నీరు, పనికిరాని నల్ల బెల్లం, యూరియా ,చెత్త, మట్టి కలిపి ఉపయోగిస్తారని స్పష్టంగా ప్రజలకు వివరించాలని సూచించారు. నాటు సారా సారా కాచే వారిని గుర్తించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా, సిఎస్ఆర్ నిధుల ద్వారా వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి బడ్జెట్లో నవోదయం కార్యక్రమానికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు గంజాయి నిర్మూలనకుపై కూడా చాలా సీరియస్ గా చర్యలు తీసుకోవాలని అన్నారు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డి అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం పై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో నాటుసారా కాచిన, అమ్మిన తీవ్రమైన నేరంగా పరిగణించాలని ఎక్కడ ఎవరు కాస్తున్నారు, ఎవరు అమ్ముతున్నారు నిఘా ఉంచి ఏ బి సి కేటగిరీలోని వారిని గుర్తించి వారిపై తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు .అవసరమైతే పి.డి. చట్టాన్ని కూడా జాగ్రత్తగా బనాయించాలన్నారు. ఇందుకోసం సచివాలయం, అంగనవాడి, ఏఎన్ఎం తదితర సిబ్బంది సేవలను కూడా వినియోగించుకోవాలన్నారు. జిల్లా పోలీసు అధికారి ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ నాటు సారా నిర్మూలనకు పోలీస్ శాఖ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.జిల్లాలో 8 డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వాటిని మారుమూల ప్రాంతాల్లో ఎవరు ఎక్కడ నాటు సారా కాచిన తెలుసుకునే విధంగా వినియోగంలోకి తెచ్చామన్నారు జిల్లాలో 200 కేసులు పట్టుకున్నామని అక్రమంగా తరలిస్తున్న మందు సీసాలను నాశనం చేసేందుకు ఉన్నతాధికారుల అనుమతి కోరామని, అనుమతి రాగానే వాటిని నాశనం చేస్తామని మంత్రికి వివరించారు అంతకు మునుపు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 14 గ్రామాల్లో సారా నాటు సారా కాశి అమ్ముతున్నట్లు గుర్తించామని వాటిని ఏబీసీ కేటగిరీలుగా విభజించామని ముఖ్యంగా మచిలీపట్నం పెడన, గూడూరు, బంటుమిల్లి, గన్నవరం మండలాల్లో సారా కాచి అమ్ముతున్నట్లు గుర్తించామని, ఇప్పటివరకు 129 కేసులు బనాయించి 73 మందిని అరెస్టు చేశామని, నాటు సారా సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 14405 ఫోన్ చేసి చెప్పాలని కోరుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అధికారులు తో కలసి ఎక్సైజ్ శాఖ రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలు ఆవిష్కరించారు.అనంతరం గుడివాడకు చెందిన కళాభారతి వీరయ్య ప్రశాంత్ , తేజ కళాజాత బృందం నాటు సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించింది. తదనంతరం మంత్రివర్యులు నాటు సారా వల్ల కలిగే దుష్ఫలితాలను తెలియజేసే ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ గంగాధర్ రావు, సహాయ సూపరింటెండెంట్ భార్గవ్, మచిలీపట్నం, ఉయ్యూరు ఆర్డిఓలు స్వాతి, హేలాషరూన్ డి ఆర్ డి ఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, శివప్రసాద్ డిఎస్పి సిహెచ్ రాజా పలువురు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ



**పెనుగంచిప్రోలు, మార్చి 27( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసిన వారికి పార్టీ సభ్యత కార్డులను గురువారం మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు పంపిణీ చేశారు, తెదేపా సభ్యత కార్డు వలన ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు ఇస్తారని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్ బీసీ నాయకులు పెనుగొండ గోపాలరావు,చింతల గురవయ్య,మాజీ టెస్ట్ బోర్డు మెంబర్ చల్లా గోపాలరావు,రిటైర్డ్ టీచర్ కాకాని వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 50% వడ్డీ మాఫీ కి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపులపై 50 % వడ్డీ మాఫీ కి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. పన్ను బకాయల వడ్డీ పై 50% రాయితీ పొందేందుకు మార్చ్ 31, 2025 చివరి తేదీ అని గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో కమిషన్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు అన్నియును ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, నగర పరిధిలోని 286 సచివాలయాల్లోనూ, ప్రతి సచివాలయంలో పన్ను చెల్లింపులకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్నవాళ్లందరూ వడ్డీ పై 50% రాయితీని పొందవచ్చు అని తెలిపారు.

## బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ భక్తులకు చలువ పందిళ్ళు, మజ్జిగ పంపిణీ కి రంగం సిద్ధం





**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'శ్రీదుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం,ఇంద్రకీలాద్రిపై భక్తుల కోసం వేసవి తాపాన్ని తట్టుకొనేందుకి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం వేసవి సందర్భంగా పలు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి కె. రామచంద్ర మోహన్ తెలిపారు. రాజగోపురం ప్రాంగణం, ప్రాకార మండపం ప్రాంతం వంటి ప్రధాన ప్రాంతాలు, భక్తులు వేచి ఉండే ప్రదేశాల్లో చలువ పందిళ్ళు,ఎండ వేడిమికి భక్తుల కాళ్ళు కాలకుండా వైట్ కూలింగ్ పెయింట్ వేయించడం, ఇప్పటికే మంచి నీటి సరఫరా చలి వేంద్రాలు ప్రారంభం చేయగా,ఉగాది నుండి ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

## వైసీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా రాబర్ట్



**రెడ్డిగూడెం మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి గా రెడ్డిగూడెం వైస్ ఎంపీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చాట్ల రాబర్ట్ ను ఎంపిక చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ స్థాపించిన తర్వాత రెడ్డిగూడెం గ్రామ పార్టీ మొదటి అధ్యక్షునిగా పని చేసిన రాబర్ట్ రెడ్డిగూడెం - 2 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం నుండి హెూరు గా జరిగిన ఎన్నికల సంగ్రామంలో గెలుపొందిన రాబర్ట్ వైస్ ఎంపీపీ గా ఎన్నిక్కె, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు అందించడం వివాద రహితంగా ఉంటూ పార్టీ పై, అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి పై ఎనలేని నమ్మకంతో ఉండటంతోనే పార్టీ నాయకత్వం రాబర్ట్ ను గుర్తించటం జరిగింది. దీనికి అనుగుణంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ లో స్థానం దక్కింది. ఈ సందర్భంగా రాబర్ట్ మాట్లాడుతూ పార్టీ కేంద్ర కమిటీ, నియోజకవర్గ ఇంచార్జీ జోగి రమేష్ ఆశీస్సులతో, వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## రాష్ట్ర వై ఎస్ ఆర్ సీపీఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి గా కన్నమాల శామ్యూల్



**పెనుగంచిప్రోలు, మార్చి 27( వార్త ప్రభ )** రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ, ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి గా జగ్గయ్యపేట నియోజకవర్గం, పెను గంచిప్రోలు మండలం లోని తోటచర్ల కు చెందిన దళిత బిడ్డ నాయకుడు శామ్యూల్ కన్నమాల నియామకం చేసిన పార్టీ అధిష్టానం. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాష లు శామ్యూల్ కు అభినందనలు తెలిపారు,

# కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు మూడో విడత బోనస్ ఆమోదం

- ఏప్రిల్ నెలలో రూ 18 కోట్లు పాడి రైతులకు ఇవ్వనున్న కృష్ణా మిల్క్ యూనియన్
- 2025-26 లో వార్షిక టర్నోవర్ రూ 1350 కోట్లు తమ లక్ష్యం
- విలేకరుల సమావేశంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడి



**విజయవాడ పశ్చిమ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సమావేశము సందర్భముగా 2024-2025 సంవత్సరమునకు గాను 3 వ (మూడవ) విడత బోనస్ గా డిసెంబర్ 2024 %-% మార్చి' 2025 మాసములకు గాను ఏప్రిల్ మాసములో 18 కోట్లు రూపాయలు ఇవ్వడానికి పాలక వర్గము నిర్ణయము తీసుకొందని చైర్మన్ చలసాని ఆంజనేయులు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరములో రూ 50 కోట్లు బోనస్ ను మూడు విడతలు గా పాడి రైతులకు పంపిణీ చేయుట జరిగిందని తెలపారు. పాలసేకరణ ధర మరియు బోనస్ తో కలిపి సమితి పాడి రైతులకు కేజీ ఫ్యాట్ కు రూ 902 /- కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లిస్తుందని, ఇది దేశంలోనే అత్యధిక ధర అని ఈ సందర్భముగా తెలిపారు.పాడి రైతు సంక్షేమ మరియు పశు సంక్షేమము క్రింద గత ఆర్థిక సంవత్సరం లో సుమారుగా రూ 18 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. నాణ్యమైన పశు వైద్యం, సబ్సిడీ పై పశు దాణా, పాల ఉత్పత్తిని మరింత పెంచే దిశగా మేలు జాతి వీర్యంను రూ 3 కోట్లు ఖర్చు చేసి సబ్సిడీ పై పాడి రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో పంపిణి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పాడిపశువుల షెడ్డులు ఏర్పాటుకు మరియు పశుగ్రాస అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక తోడ్పాటుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఈ సందర్భముగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుడమేరు వరద ముంపు సమయంలో 42 రోజులు విజయవాడ ఫ్యాక్టరీ మూతబడి రూ 24 కోట్ల నష్టం వాటిల్లినప్పటికీ ముందు చూపుతో నిర్మించిన కామదేను ఫ్యాక్టరీ, పాడి రైతులు, సమితి సిబ్బంది, వినియోగదారుల సహకారంతో రోజువారీ నిర్వహణలో ఎటువంటి ఆటంకం లేకుండా సమితి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించగలిగిందని తెలిపారు. ఆ విపత్కర పరిస్థితుల్లో సంస్థకు సహాయక సహకారాలు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మరియు అండగా నిలిచిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దివంగత శ్వేత విప్లవ పితామహుడుడాక్టర్ వర్గీస్ కురియన్ మార్గ నిర్దేశాలకు అనుగుణముగా పని చేస్తున్న సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని, కురియన్ వినియోగదారుని నుండి ఆర్జించిన ప్రతి రూపాయి లో 75% రైతు కు చేరినప్పుడే సహకార స్ఫూర్తి కి సార్థకం అని తెల్పగా, కృష్ణా మిల్క్ యూనియన్ వినియోగదారుని నుండి ఆర్జించిన ప్రతి రూపాయి 85% పాడి రైతులకు అందజేస్తున్న ఏకైక సంస్థ అని తెలిపారు. కృష్ణా మిల్క్ యూనియన్ భవిష్యత్తు లో కొత్త మార్కెట్లకు విస్తరణ, నూతన ఉత్పత్తుల ఆవిష్కరణతో మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత కృషి చేస్తుందని తెలిపారు. 2025 -26 ఆర్థిక సంవత్సరం లో రూ 1350 కోట్లు టర్నోవర్ లక్ష్యముగా సమితి ముందుకు సాగుతుందని తెలిపారు. దాసరి వెంకట బాలవర్ధనరావు , వుయ్యూరు అంజిరెడ్డి , అర్జా వెంకట నగేష్ , చలసాని చక్రపాణి, వి.బి.కె.వి సుబ్బారావు, వేమూరి సాయి వెంకట రమణ , పలగాని కొండలరావు , బొట్టు రామచంద్రరావు , పాలడుగు వెంకట రామ వర ప్రసాద్ , నెలకుదిటి నాగేశ్వరరావు , చెరుకూరి లవయ్య,శ్రీమతి నెక్కలపు వాణి శ్రీ, , శ్రీమతి శనగల వెంకట శివ జ్యోతి, శ్రీమతి మద్దుకూరి వెంకట లక్ష్మి , పాల్గొన్నారు.

## తుమ్మలపాలెం ఉప సర్పంచ్ గా నండూరి బేబీ ఎన్నిక



**ఇబ్రహీంపట్నం, మార్చ్ 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని తుమ్మలపాలెం పంచాయతీ ఉపసర్పంచ్ గా నండూరి బేబీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం జరిగింది. తొలుత ఈ ఎన్నికపై కొంత ఉత్కంఠ నెలకొన్నప్పటికీ తర్వాత ప్రశాంతంగా ముగిసింది. ఏకగ్రీవంగా ఎన్నికైన బేబీకి రిటర్నింగ్ అధికారి మనోజ్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఉప సర్పంచ్ కు సర్పంచ్ బొమ్ము వెంకటరమణ, కార్యదర్శి సరోజా బాయి, వార్డు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీఎంఎఫ్ జిల్లా అడహాక్ కమిటీ నియమాకం



**శ్రీకాకుళం,మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ అడహాక్ కమిటీ శ్రీకాకుళం జిల్లా శాఖను ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి అధికారికంగా ప్రకటించారు. త్వరలో జిల్లా మహాసభలను నిర్వహించి జిల్లా కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి తో పాటు పాల్గొన్న ఏపీఎంఎఫ్ నాయకులు డా.డోల అప్పన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీగా కన్వీనర్ చింతపల్లి నాగభూషణరావు, కో కన్వీనర్లుగా డాఎం తిత్తి ప్రవీణ్ కుమార్, టెంక శ్రీను, ఆకుల మాధవ్, రాము, బొడ్డేపల్లి రాజేష్ లను ఢిల్లీ బాబు రెడ్డి నియమించారు.

## పెద్దశేష వాహనంపై శ్రీ కోదండరాముడి వైభవం



**తిరుపతి,మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు గురువా రం రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీ రామచంద్రమూర్తి భక్తులకు కనువిందు చేశారు. గజరాజులు ముందు కదులుతుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటా లతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.బిశేష వాహపంపై స్వామివారిని దర్శించే భక్తుల్ని కాపాడుతానని, భక్తులు శేషుని వలే తనకు నిత్యసేవకులుగా ఉండి సత్ఫలాలు పొందాలని ఈ వాహనసేవ ద్వారా స్వామివారు అనుగ్రహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో శ్రీ రవి, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ధరఖాస్తుదారుల్లో అయోమయం

**కామారెడ్డి,మార్చ్ 27.:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,సభావత్ వినోద్ నాయక్ లు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ల స్వయం ఉపాధి నిమిత్తం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో సాంకేతిక సమస్యలతో చాలా మంది అర్జీదారులు అయోమయంలో వున్నారు. గతంలో కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్ళలో లబ్ది పొందని వారికి సైతం ఇది వరకు దరఖాస్తు చేసుకున్న బెనిఫిషరి నంబర్ వచ్చి దరఖాస్తు తిరస్కరణకి గురవుతుంది.లబ్ది పొందని వారి దరఖాస్తులు తిరస్కరణకు గురవడంతో లబ్దిదారులు అయోమయంలో వున్నారు, ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ది పొందకున్నా ఇప్పుడు దరఖాస్తు చేసుకుందామంటే తిరస్కరణకు గురవడంతో నిరుద్యోగ యువత నిరాశకు లోనవ్వాల్సి వస్తుంది.

# పట్టణాలలో ఆస్తిపన్ను బకాయిలపై 100% వడ్డీ మాఫీ చేయాలి

- బకాయిల చెల్లింపునకు రెండు నెలల సమయం ఇవ్వాలి
- ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ వినతి




**విజయవాడ పశ్చిమ మార్చి 27: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆస్తి పన్ను బకాయిలపై విధిస్తున్న వడ్డీని నూరు శాతం పూర్తిగా మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పట్టణాలలో ఆస్తి పన్నుబకాయిలపై ఈ నెలాఖరు వరకు 50 శాతం వడ్డీ రాయితీ ఇస్తూ, ఆరు రోజుల్లోగా బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం జీవో నెంబర్ 46 విడుదల చేసిందనీ, అయితే బకాయిలు చెల్లింపునకు ప్రజలకు మరో రెండు నెలలు గడువు ఇవ్వాలని ఆయన కోరారు.పాత బకాయిలే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరంలో చెల్లించే పన్నులపై కూడా 24% వడ్డీ వసూలు చేయటం సమంజసం కాదన్నారు.గత నాలుగు సంవత్సరాల నుండి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం ఆధారంగా ప్రతి సంవత్సరం 15% చొప్పున 100% ఇంటి పన్ను పెంచారనీ, ఈ భారాలే తగ్గించాలని ప్రజలు కోరుతుండగా, వడ్డీ కూడా వసూలు చేయటం బాధాకరమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.పన్నులు, వడ్డీ వసూళ్లకు 15 ఆర్థిక సంఘం సిఫారసులతో ముడి పెట్టడం తగదన్నారు.కావున ప్రభుత్వం పునరాలోచన చేసి జీవోలో మార్పులు చేసి వడ్డీ పూర్తిగా రద్దు చేయాలన్నారు. మే నెల ఆఖరు లోపు వడ్డీ లేకుండా చెల్లించే అవకాశం కల్పిస్తూ జీవోలో మార్పులు చేయాలనీ ఆయన కోరారు.మార్చి 8వ తేదీన తెలంగాణలో 90 శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చారనీ తెలియజేశారు.గతంలో మన రాష్ట్రంలో దాదాపు ఎక్కువ సంవత్సరాల్లో వడ్డీ రద్దు చేస్తూ ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జీవోలో మార్పులు చేయాలన్నారు.ఇప్పటికే వడ్డీ చెల్లించిన వారికి రాబోయే సంవత్సరంలో పన్ను చెల్లింపులో దానిని మినహాయించాలనీ ఆకుల శ్రీనివాస్ సూచించారు.ఆస్తి విలువ ఆధారిత ఇంటిపన్ను విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలన్నారు.25 -26 సంవత్సరం పన్ను పెంపు నిలిపివేయాలనీ ,మొత్తంగా 24 శాతం వడ్డీ విధానాన్నే ప్రభుత్వం సమీక్షించి మార్పులు చేయాలనీ ఆయన కోరారు. ప్రస్తుతం ఆస్తిపన్నును ఏటా 15 శాతం చొప్పున పెంచుతున్నారనీ,కొద్ది రోజులలో ఏప్రిల్ నెల వస్తున్నదనీ ,ఏప్రిల్ నెల రాగానే మరల ఆస్తిపన్ను 15 శాతం పెంచుతారనీ ఆవేదన వ్యక్తం చేశారు. 15 శాతం చొప్పున పెంచితేనే ఈ చట్టం వచ్చిన నాటి నుండి నేటికి ఆస్తిపన్ను 100 శాతం పెరిగిందనీ, భవిష్యత్తులో ఇది ఇంకా పెరుగుతుందన్నారు. నిర్మాణంలో ఎలాంటి మార్పులు చేసినా, ఖాళీ స్థలాన్ని ఎవరికైనా అమ్మినా ఆనాటికున్న ఆస్తి కేపిటల్ విలువ (మార్కెట్ విలువ) పై పన్ను విధిస్తున్నారనీ ఇది ప్రజలకు ఎంతో భారంగా మారుతున్నదనీ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ పై కూటమి నాయకులు దాడి అడ్డుపడని పోలీసులు.

### కవరేజీ చేస్తున్న న్యూస్ రైటర్ ఎడిటర్ ను కులం పేరుతో దూషించి దాడి.




**కైకలూరు మార్చి 27 (వార్తా ప్రభ)** గత వైసీపీ ప్రభుత్వంలో జర్నలిస్టులపై అనేకచోట్ల దాడులు చేసినప్పుడు తెలుగుదేశం నాయకులు జర్నలిస్టులపై దాడులు చేయటం హేయమైన చర్యలని చెప్పిన నాయకులే ఎన్నికలు జరిగి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన తర్వాత అదే నాయకులు ప్రేరణలో జర్నలిస్టులపై దాడులు చేయటం దారుణమని ఇది ప్రతి ఒక్కరు ఖండించాలి.గురువారం కైకలూరు మండలం వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతుండగా బుజ్జిబలపట్నం సెగ్మెంట్ కి చెందిన వైయస్సార్సీపి ఎంపీటీసీ,ని ఎన్డీఏ కూటమి నాయకులు ఇబ్బంది పెట్టి అక్రమంగా తరలిస్తున్నారని, సమాచారం అందుకున్నటువంటి కైకలూరు న్యూస్ రైట్ దినపత్రిక ఎడిటర్ కూరేళ్ల కిషోర్ మరియు సాక్షి టీవీ విలేకర్ బోర్ర శ్రీనివాస్ కవరేజీ కోసం వెళ్ళటం జరిగింది. ఈ సందర్భంలో న్యూస్ రైట్ ఎడిటర్ కురెళ్ళ కిషోర్ ఎంపీటీసీ వ్యక్తిని బలవంతంగా కారులో తరలిస్తూ ఉండంగా ఆయన భార్య ఏడుస్తూ ఉంటే ఇది చూసి వీడియో తీస్తూ ఉండంగా ఎన్డీఏ కూటమి నాయకులు మూకుమ్మడిగా అతనిపై దాడి చేసి విచక్షణారహితంగా కనిపించకుండా దొరికిన చోటల్లా పిడిగుద్దులతో, కడుపులో, డొక్కలో, బీర్జాలపై వారికి దొరికిన చోటల్లా క్రింద పడవేసి కొడుతూ కులం పేరుతో దూషించి చంపేయండి అంటూ, కొడుతుండగా అదే గ్రామానికి సంబంధించినటువంటి ఓగిరాల శ్రీకాంత్, సూరి, శ్యామ్ సుందర్, మేజర్ వచ్చి అడ్డుపడి అతనిని రక్షించడం జరిగింది.ఇంత జరుగుతున్న మాకెందుకులే వారు వారు కొట్టుకు చస్తారు అంటూ రూరల్ పోలీసులు చోద్యం చూస్తున్నారు.గొడవలు,కొట్లాటలు జరుగుతుంటే సర్ది చెప్పి రక్షించాల్సిన పోలీసులు బక్షకుల్లాగా కొట్టేవారికి సపోర్టుగా నిలిచి ప్రోత్సహించినట్టుగా ఉందని అక్కడ గొడవ జరుగుతున్న సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న నాయకులు, గ్రామస్తులు పోలీసులపై పలు ఆరోపణలు చేస్తున్నారు. కళ్ళ ముందే ఒక వ్యక్తిని ఇంత దారుణంగా పదుల సంఖ్యలో చుట్టుముట్టి వారి ఇష్టం వచ్చినట్లు కొడుతుంటే పోలీసులు గాని అక్కడ ఉన్నా ఎన్డీఏ కూటమి నాయకులు గానీ ఎవరు ఆపటానికి సాహసించలేదని అందువల్లే అతనిపై ఇంతమంది దాడి చేయటానికి పూనుకున్నారని గ్రామస్తులు అంటున్నారు. కనీసం దాడి చేసి చచ్చేడ బ్రతికేడ అని చూడకుండా వెళ్లిపోవడంతో కొంతమంది అతనిని కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. కైకలూరు ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు మరియు ఏపీడబ్ల్యూజే నాయకులు బాధితుని పరామర్శించి,తక్షణమే దాడి చేసిన వ్యక్తులు ఎవరైతే ఉన్నారో పార్టీలకు ఆతీతంగా కేసు నమోదు చేసి అరెస్టుచేసి బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో జర్నలిస్ట్ యూనియన్ ద్వారా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు మాణిక్యాలరావు ,అద్దంకి శ్రీనివాసరావు, జర్నలిస్టులు పాల్గొన్నారు

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరునిసనిధిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చన్నాయుడుదంపతులు



**మోపిదేవి: అవనిగడ్డ: మార్చి 27(వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చన్నాయుడు,దంపతులు దర్శించుకున్నారు.దేవస్థానానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఆలయ వేద పండితులు ఘన స్వాగతం పలికారు. మంత్రి దంపతులు ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో పాలు పోసి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దంపతులకు ఆలయ కార్య నిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు జ్ఞప్తికగా శ్రీ స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదంతో పాటు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత




**అమలాపురం మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణం విద్యుత్ నగర్ లో గల చిక్కం కేశవరావుకు యాక్సిడెంట్ జరిగి కొంతకాలంగా మంచానికి పరిమితమై ఉన్నారు. ఆయనకు ఆర్థిక సహాయం చేయుట కొరకు వెళ్లిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) అతని పరిస్థితిని చూసి చలించి అధికారులతో డి ఎం. హెచ్. ఓ, డి. సి. హెచ్. ఎస్ తో మాట్లాడి ఎటువంటి ఆధారం లేని ఈ కుటుంబాన్ని ఈరోజు అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు వైద్య సేవల నిమిత్తం జాయిన్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డి. సి. హెచ్. ఎస్. డాక్టర్ కె.కార్తీక్ , అడిషనల్ డి.ఎం.అండ్ హెచ్. ఓ భరత లక్ష్మి ,హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.. శంకరరావు, డాక్టర్ జై రాంజీ బాబు,డాక్టర్ విజయలక్ష్మి ,రెడ్ క్రాస్ సభ్యులు జల్లి సుజాత,పట్నాల రమణ, రమేష్,శేఖర్, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ జి.కొండూరు మండల అధ్యక్షుడిగా జడ రాంబాబు

### మైలవరం మండల అధ్యక్షుడిగా గర్నెపూడి వెంకటరావు





**జి.కొండూరు:మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జి. కొండూరు మండల అధ్యక్షుడిగా దుగ్గిరాలపాడు గ్రామ సర్పంచ్ జడ రాంబాబు నియమితుల య్యారు.అలాగే ఆ పార్టీ మైలవరం మండల అధ్యక్షుడిగా మరోసారి చంద్రగూడెం గ్రామానికి చెందిన గర్నెపూడి వెంకట్రావు నియామకమయ్యా రు.ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైనట్లు వారు తెలిపారు.ఈ పదవి రావటానికి కారకులైన మైలవరం నియోజకవర్గం ఇంచార్జి జోగి రమేష్, జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ , పార్టీ వ్యవస్థాపకులు జగన్మోహన్ రెడ్డి లకు జడ రాంబాబు గర్నెపూడి వెంకట్రావు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## నిత్యావసరాల ధరలపై పటిష్ట పర్యవేక్షణ కీలకం

- సామాన్య ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు సమష్టి కృషి అవసరం
- భవిష్యత్తు ప్రణాళికపై ఏప్రిల్‌లో వర్క్‌షాప్
- ఉత్పత్తి, వినియోగ, వ్యాపార వర్గాలతో మేధో మథనం
- ధరల పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వినియోగదారుల ప్రయోజనాలకు భరోసా కల్పించేలా కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడకుండా నిఘాతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు.గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లాస్థాయి ధరల పర్యవేక్షణ, నియంత్రణ, మార్కెట్ జోక్యం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పౌర సరఫరాలు, మార్కెటింగ్, వ్యవసాయం, ఉద్యాన తదితర శాఖల అధికారులతో పాటు వ్యాపార, వాణిజ్య సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవరి, మార్చితో పోల్చితే ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చిలో కూరగాయల ధరల్లో వ్యత్యాసాలు, విజయవాడ రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, కాళేశ్వరరావు రిటైల్ మార్కెట్ల పరిస్థితులకు అనుగుణంగా విజయవాడ రైతుబజార్లలో నిర్ణయించిన ధరలు, బియ్యం, కందిపప్పు, పామాయిల్ తదితర నిత్యావసర సరుకుల ధరల్లో మార్పులు తదితరాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర వ్యవసాయ, ఇతర వస్తువుల ఉత్పత్తి ధోరణులు, ప్రస్తుత ధరలు, భవిష్యత్తు ధరలపై అంచనాలు తదితరాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించి ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగితే యుద్ధప్రాతిపదికన స్పందించి, వినియోగదారులు ఇబ్బంది పడకుండా మార్కెటింగ్ జోక్యంతో పాటు ఇతర చర్యలు తీసుకోవాలన్నారు. అమరావతికి ముఖద్వారంగా విజయవాడ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రైతులు, వినియోగదారులు, వ్యాపార వాణిజ్య వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు ప్రణాళికల రూపకల్పన, అమలు లక్ష్యంగా ఏప్రిల్‌లో భాగస్వామ్య పక్షాలతో వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందని.. మేధోమథనంలో వచ్చిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో డీఎస్‌వో ఎ.పాపారావు, జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ కృష్ణ చైతన్య, జిల్లా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, రైసు మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ రాళ్ల తొలగింపులో కమిషనర్ వెనకడుగు

● ఒక రియాల్టర్ గోడను కూల్చి మరో రియాల్టర్ వెంచర్లో రాళ్లను తొలగించకపోవడం ఏంటి ? ● రియాల్టర్ల కాసుల కోసం కమిషనర్ కథానాయకుడిగా మారాడా? ● ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న స్థానికులు



**తొర్రూర్ మార్చి 27(వార్తా ప్రభ)** పట్టణ కేంద్రంలో అక్రమ వెంచర్లు గత కొంతకాలంగా, రియాల్టర్లు ఏదేచగా ప్లాట్లను అమ్మకాలు చేస్తున్నారు. ఈ అక్రమ వెంచర్లకు అనుమతులు లేకున్నా, ప్లాట్లు చేసి అమ్మకాలు జరుపుకోవడం జరిగింది. గురువారం, తొర్రూరు పట్టణ కేంద్రంలోని సర్వే నగర్ ప్రాంతంలో, ఎలాంటి నోటీసులు లేకుండా ఓ రియాల్టర్ గోడను కమిషనర్ కూల్చి వేయడం



జరిగింది. దాని వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబరు 60, 62 లో అక్రమ వెంచర్, ఉన్న కూడా అందులో రెండు మూడు రాళ్లు మాత్రమే తొలగించి, కొత్త నాటకానికి కమిషనర్ తెరలేపడంతో చర్చనీ అంశంగా మారింది. ఆ అక్రమ వెంచర్లో రాళ్లు తొలగించకుండా రియాల్టారుకు కొమ్ము కాయడంతో, కమిషనర్ వ్యవహారం తీరుపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ రియాల్టర్, కమిషనర్ ను సైతం బుట్టలో వేసుకున్నాడని వదంతులు వినిపిస్తున్నాయి, కానీ స్థానికులు మాత్రమే ఇది నిజమే అంటున్నారు. రియాల్టర్ల రీల్ దందాకు, కమిషనర్ కథానాయకుడిగా కనిపించడం విశేషం. ఒక రియాల్టర్ ఫోన్ చేసి కంప్లైంట్ చేస్తే మరో రియాల్టర్ ది కూల్చివేయడం కమిషనర్ చేసే పని కాదని స్థానికులు నివ్వెర పోతున్నారు. అక్రమ వెంచర్ల దందాకు కమిషనర్ కొమ్ము కాయడంతో ప్రభుత్వ ఖజానాకు గండి. ఇలాంటి రియాల్టర్ల నయా దందాకు అధికారులు చేతివాటాలకు ఆశపడి, స్వలాభం కోసం ఈ దందాను ఆపలేకపోతున్నారనే వినికిడి. కావున జిల్లా కలెక్టర్ ఈ అంశంపై స్పందించి, రియాల్టర్ల అక్రమ వెంచర్ల, వ్యవహారంపై, వారి కొమ్ముకాస్తున్న కమిషనర్ పై, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకొన ప్లాట్ల కొనుగోలుదారులకు న్యాయం చేయాలని కోరుకున్నారు.

### అక్రమ వెంచర్ లో నాటిన రాళ్లను ఎందుకు తొలగించలేదు- కమిషనర్ తొర్రూరు



ఈ అంశంపై వార్తా ప్రభ పత్రిక ప్రతినిధి చరవాణి ద్వారా కమిషనర్ ను వివరణ కోరగాసర్వి నగర్ అక్రమ వెంచర్లకు ఎవరికి ఎలాంటి అనుమతులు లేవని, కూల్చివేసిన గోడకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, పక్కనే ఉన్న మరొక రియాల్టర్ అక్రమ వెంచర్ యొక్క రాళ్ళను ఎందుకు తొలగించ లేదంటే, వాటిని రేపు నోటీసులు ఇచ్చి పూర్తిగా తొలగిస్తామని చెప్పడంతో పలు అనుమానాలకు తావిస్తుంది.

# బంగారు ఆభరణాల చోరీ కేసును ఛేదించిన బాచుపల్లి పోలీసులు

● బంగారు ఆభరణాలు చోరీ చేసిన వ్యక్తి ఓ పాత నేరస్తుడైన నాజర్ గా గుర్తింపు
● నిందితుడికి పాత కేసులలో పిడియాక్ట్ విధించిన తీరు మార్చుకోని ప్రబుద్ధుడు
● కసును ఛేదించిన పోలీసులను అభినందించి రివార్డులను అందజేసిన డీసీపీ




**నిజాంపేట్ మార్చి 27 (వార్తాప్రభ)** : ఇంటి తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్న ఒక పాత నేరస్తుని అరెస్ట్ చేసి అతని నుంచి 20 లక్షల రూపాయలు విలువజేసే ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు బాచుపల్లి పోలీసులు. ఈ సందర్భంగా గురువారం బాలానగర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి కె. సురేష్ కుమార్ వివరాలను వెల్లడించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి ప్రగతి నగర్ కాకతీయ హిల్స్ లోని ఒక అపార్ట్మెంట్ ఫ్లాట్ లోని ఈనెల 22 వ తేదీన ఇంటి తాళాలం పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అందులో భాగంగా పాత నేరస్తుడైన మహమ్మద్ నాజర్ ను అదుపులోకి తీసుకొని విచారించగా నాజర్ రెండో భార్య చోరీకి గురైన ఇంటి యజమానురాలి స్నేహితురాలని తెలిసింది నిత్యం ఆ ఇంటి యజమానురాలు బంగారు ఆభరణాలు ధరిస్తూ కనబడడంతో ఇద్దరు కలిసి చోరీకి పన్నాగం పన్నారు. ఈనెల 22వ తేదీన ఆ ఇంట్లో ఎవరూ లేరని తెలుసుకున్న నాజర్ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో దాచి ఉంచిన 25 తులాల బంగారు ఆభరణాలు 15 తులాల వెండి గొలుసును ఎత్తుకు వెళ్లి తన రెండో భార్య అయిన శోభారానికి ఇచ్చాడు. వాటిని 26వ తేదీన విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నాజర్ గతంలో 6 కేసులపై జైలుకు వెళ్ళగా అతనిపై పీడియాక్ట్ సైతం విధించామని జైలు నుంచి విడుదలైన తన ప్రవర్తన మార్చుకోకుండా చోరీకి పాల్పడ్డాడని, నిందితుడు నాజర్ అతని రెండో భార్య శోభారాణిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు గా బాలనగర్ డిసిపి తెలిపారు. కేసును చేయించడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించి వారికి రివార్డులను అందజేశారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం పంచాంగం ఆవిష్కరించిన పుష్పగిరి పీఠాధిపతులు విద్యాశంకర భారతీ స్వామివారు




**కుత్బుల్లాపూర్ మార్చి 27 (వార్తాప్రభ)** : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనికి చెందిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సరం పంచాంగాలను పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు "శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు" 27వ తేది గురువారం ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు విద్యాశంకర భారతీ స్వామి వారు మాట్లాడుతూ పంచాంగాలు భారతీయ శాస్త్రీయ పరిజ్ఞానానికి, సనాతన ధర్మ మార్గానికి ప్రతీకలని అన్నారు. విశ్వావసు నామ సంవత్సరం లో రాష్ట్రంలో ప్రజలు నిర్భయంగా జీవనం గడపాలని, ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తమ సంఘం ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని పేర్కొన్నారు. పుష్పగిరి పీఠాధిపతులు జగద్గురు "శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారి జన్మదినం సందర్భంగా స్వామి వారికి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, గడ్డం రాంబాబు, నిట్టల సుబ్రహ్మణ్య స్వామి, రామడుగు రామకృష్ణ శాస్త్రి, శివ భాస్కర్, నాగమోహన్, అచ్యుతుని రాజీ ఫణీంద్ర, మాలతి శ్రీనివాస్, రేఖాజ్యోతి, సుబ్బలక్ష్మి, చంద్రశేఖర్ ప్రభృతులు పాల్గొన్నారు.

# భావవ్యక్తీకరణలో బాగమే సీనియర్ జర్నలిస్ట్ గంగన్న అరెస్టు.

*పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీ పై వార్త ప్రచురించడం నేరంగా భావిచండం అప్రజాస్వామికం.*
*ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి.*



**జవహర్ నగర్, మార్చి, 27:(వార్తా ప్రభ)**గత 40 సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో నీతి, నిజాయితీ విలువలకు మరో పేరుగా నిలిచిన కామారెడ్డికి చెందిన ఒక ప్రముఖ జర్నలిస్టు గంగన్న ను గురువారం రోజు జూకల్ పోలీసులు అక్రమ అరెస్టుకు గురిచేయడాన్ని ఐ.ఎఫ్.టి.యు.జాతీయ కార్యదర్శి షేక్ షావలి పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. బుదవారం రోజు ఒక పాఠశాలలో పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించిన వార్తను కుటుంబ యాప్ ద్వారా ప్రచురించినందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నేరంగా పరిగణించి, గంగన్నను ఉదయం తన నివాసం నుండి భయటకు తీసుకెళ్ళారని, ఈక్రమంలో కుటుంబ సభ్యులు అడ్డుతగిలారని అన్నారు. ఒక విషయంపై మాట్లాడడానికి మాత్రమేనని, అలా భయటకు వెళ్ళి టీ త్రాగి పంపిస్తామని జూకల్ పోలీసులు కుటుంబ సభ్యులను నమ్మించేలా వ్యవహరించేలా చేశారని అన్నారు. ఆతర్వాత బలవంతంగా తమ అదుపులోకి తీసుకొని, అరెస్టుకు గురిచేయడం లాంటి చర్య ప్రతిక స్వేచ్చ, స్వతంత్రాలపై, భావవ్యక్తీకరణపై జరిగిన దాడిలో బాగంగా జరిగిన అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఇప్పటికైన పదవ తరగతి గణిత ప్రశ్నపత్రం లీకేజీపై విచారణ జరుపకుండా, వాస్తవాలను సేకరించి, ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేలా వ్యవహారించిన ఒక జర్నలిస్టును ప్రశంసించాలని కానీ, అందుకు విరుద్ధంగా అవినీతి, అక్రమాలకు పాల్పడే వ్యక్తులకు వత్తాసుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటయిన విషయం. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దగా తేడాలేదని ఎండగట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పక్షాన నిలబడి, ఎందరు, ఎన్నిరకాల బెదిరింపులకు పాల్పడిన అదరలేదు, బెదరలేదు అని గుర్తుచేశారు. నేడు పేపర్ లీకేజీ పై ఇలా కక్ష్యాపూరితమైన చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నదంటే? దీని వెనుక పెద్ద కుట్ర కోణమే దాగుందనే సందేహాన్ని వ్యక్తం చేశారు. ఒక పత్రికకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తూ, నిజామాబాద్, జూకల్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి మాఫియా దందాలపై వార్తలు సేకరించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వం, ప్రజల ముందుకు తేవడం గిట్టని కొందరు అవినీతి అధికారులు, మాఫియా దళారుల పన్నాగంలో బాగంగా, పదవ తరగతి లీకేజీని ఒక కారణంగా చూపి, అతని నైతికతను, విలువలను దెబ్బతీసే కుట్రలో బాగమే పోలీసులను ఉసిగొల్పారని ఆరోపించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, గంగన్నను విడుదల చేయాలని షేక్ షావలి డిమాండ్ చేశారు.

# రాణిగంజ్ డిపోలో ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డ్స్ ప్రధానం..



**సికింద్రాబాద్ మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: సికింద్రాబాద్ రాణిగంజ్ డిపోలో గురువారం ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డ్స్ ప్రధానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ జి.ఎన్ పవిత్ర హాసరై ఉత్తమ ఉద్యోగులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరూ చిత్తశుద్ధితో క్రమశిక్షణతో పనిచేస్తున్నారని అన్నారు, ఇకముందు కూడా ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్, అసిస్టెంట్ మేనేజర్ పర్సనల్ అనిత, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ మొహమ్మద్ అలీ, అసిస్టెంట్ ఇంజనీర్ సరిత, అసిస్టెంట్ ఇంజనీర్ గోవింద్, డిపో వెల్ఫేర్ మెంబర్ వి గోపాల్ రావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మెట్రో భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నామని, ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎంఆర్సీఎల్) అందించిన ప్రతిపాదనల ప్రకారం ఉమ్మడి తనిఖీలకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గురువారం జరిగిన మెట్రోరైలు కార్పొరేషన్ బోర్డు సమావేశానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టర్ కార్యాలయం నుంచి వర్చువల్గా హాజరయ్యారు. సమావేశంలో మెట్రో రైలు ప్రాజెక్టు భూ సేకరణ సంబంధిత అంశాలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఫేజ్-1 విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు భూ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామన్నారు. ఫేజ్-1 కారిడార్ 1ఏ (గన్నవరం-పీఎన్బీఎస్), కారిడార్ 1బీ (పీఎన్బీఎస్-పెనమలూరు) భూ సేకరణ ప్రక్రియలో భాగంగా వివిధ శాఖల అధికారుల ఉమ్మడి తనిఖీలు, నిధుల అంచనాలతో నివేదిక రూపకల్పన, సామాజిక ప్రభావ అంచనా (ఎస్ఐఏ) అధ్యయనం తదితరాలకు చొరవ చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ జిల్లా వరకు చూస్తే విజయవాడ సెంట్రల్, విజయవాడ ఉత్తర, విజయవాడ తూర్పు, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో దాదాపు 10 ఎకరాల సేకరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# కేసరపల్లి గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ ఎన్నిక



**హనుమాన్ జంక్షన్,మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేసరిపల్లి గ్రామపంచాయతీ ఉప ఎన్నిక గురువారం రసవత్తరంగా సాగింది సార్వత్రిక ఎన్నికల అనంతరం జరుగుతున్న మొదటి ఎన్నికలు కావడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ కూటమి అభ్యర్థి గెలవాలన్న లక్ష్యంతో నాయకులు పనిచేశారు ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నకూటమి నాయకులు ప్రత్యర్థి వర్గానికిచిన్న అవకాశం కూడా ఇవ్వకుండా అభ్యర్థి గెలుపుకు పాములు కదిపారు ఉప సర్పంచ్ ఎన్నికకు ప్రత్యర్థి వర్గం కూడా సన్నద్ధమవుతున్న సమాచారం అందుకున్న మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు ముఖ్య నేతలతో అంతర్గత సమావేశాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు కూటమి అభ్యర్థి అయిన శ్రీధర్ బాబుకు మద్దతు కూడగట్టడంలో సఫలీకృతమయ్యారు.గురువారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో ఈ ఓ పి ఆర్ డి భవాని ఎన్నికల అధికారిక వ్యవహరించిన ఈ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయినా తెలుగుదేశం యువ నాయకులు ఒకటోవా వార్డు సభ్యులు అయినా జాస్తి శ్రీధర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు పంచాయతీ పరిధిలో మొత్తం



16 వార్డులు ఉండగా 15మంది వార్డు సభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు వెంకట నరసింహ పురం వార్డు సభ్యులైన రాజు ఈ ఎన్నికకు గైర్హాజరయ్యారు.సర్పంచి చేబ్రోలు మౌనిక తో సహా 14 మంది వార్డు సభ్యులు శ్రీధర్ బాబును ఉపసర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన శ్రీధర్ బాబుకు గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు గన్నవరం ఏఎంసీ మాజీ.చైర్మన్ పొట్లూరి బసవరావు ఎంపీటీసీ సభ్యులు సొంటి కిషోర్ బాబు గ్రామ పార్టీ అధ్యక్షులు పలగాని బాలకృష్ణ పార్టీ సెక్రటరీ మన్నే సుబ్బారావు నీటి సంఘం అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్ కృష్ణాజిల్లా కార్యదర్శి జూపల్లి సురేష్ రాష్ట్ర మహిళా కార్యదర్శి మండవ లక్ష్మి కేసరపల్లి టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాస్ కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మండవ అన్వేష్ గన్నవరం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అభ్యాజ్ ఐ టి డి పి మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ బొర్రా ఓంసాయి మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు చిక్కవరపు నాగమణి అజ్జంపూడి తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షురాలు దోబ శాంతమ్మ కేసరపల్లి గ్రామ పెద్దలు జాస్తి వీరబాబు లిమరీదు రాంబాబు బొంకుర అప్పారావు సొంటి వీరబాబు,అన్నే శ్రీనివాసరావు, వడ్డెర సంఘం అధ్యక్షుడు గొడ్డల శీను, పల్లపు శీన పల్లపు కేశవులు, తదితరులు అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు భారీ ర్యాలీగా పంచాయతీ కార్యాలయం చేరుకొని ఉప సర్పంచ్ శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుస్తకం హస్త భూషణం..

**పుస్తకం మస్తకానికి మంచి నేస్తం...**
**చిరిగిన చొక్కా తొడుక్కో- మంచి పుస్తకం కొనుక్కో...**
**ఇలాంటి మాటలు ఇప్పుడు వినపడితే ఒట్టు...**



నిజంగానే ఒక రోజు తిరుమలలో టిటిడి పుస్తక శాలలో చక్కని పుస్తకాలు కొనుక్కుని చేతిలో పసిపాపలా ఎత్తుకున్నట్లు పట్టుకుని వ్యాహ్యాళిగా ప్రధాన ద్వారం ముందు ఉండే మెట్లపై రెండో నెల గర్భంతో ఉన్న నా భార్యతో కలిసి కూర్చున్నాను. సహజంగా పోలీసులు లేవండి.. లేవండి అని పంపించేస్తూ ఉంటారు. అది చల్లని ప్రదోష కాలం. ఎంతో హాయిగా మలయప్ప స్వామి ఆలయం ముందు సాయంకాల సమయంలో గాలి శరీరాన్ని స్పృశిస్తూ ఉంటే స్వామే పలకరిస్తున్నారా..అనేంత పులకింత ఆ మలయమారుతం తగిలి ఒడలు పులకరిస్తున్నాయి. అటు ఇటు తిరిగే భక్తులను కనువిందుగా చూస్తూ అక్కడే కాలక్షేపం చేస్తున్నాము.. పుస్తకాలకు ఉన్న విలువేమిటో ఆ రోజు ప్రత్యక్షంగా చూశాము. అందరినీ వెళ్ళండి వెళ్ళండి అని తరిమేస్తున్న పోలీసులు నా చంకలో పిల్లవాడిని ఎత్తుకున్నట్టు ఉన్న అన్ని పుస్తకాలను చూసి ఎవరో చెప్పినట్టు మా వైపు రాకుండా...ఇద్దర్నీ విడిచి అందరినీ దూరంగా పంపిస్తున్నారు. మళ్ళీ మా దగ్గర లోకి రావడం... మళ్ళీ వెనక్కి వెళ్ళిపోవడం. మా ఆవిడ ఆశ్చర్యంగా చూస్తోంది. పోలీసుల లేవండి అనకుండా వెళ్ళిపోవడం ఆమెకు చాలా ఆశ్చర్యం ఆనందం కలిగిస్తోంది. అరగంట పాటు అక్కడే హాయిగా కూర్చుని లేచాం. ముఖద్వారం నుంచి ధ్వజస్తంభం పీఠం కనిపిస్తుంటే అసంకల్పితంగా ఆ ముందుకు అడుగులు వేస్తూ వెళ్ళాను. నన్ను నా పుస్తకాలు పట్టుకున్న విధానాన్ని గమనించిన ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఏమంటారో అని మా ఆవిడ వెళ్ళి పోదాం అంటోంది. ఆమె మాట పట్టించుకోకుండా ముందుకు దారి తీసాను. ఆవిడ మాత్రం ఆగిపోయింది. ఆ ఇన్స్పెక్టర్ నా వైపు నవ్వుతూ గౌరవంగా అభివాదం చేసి చేయునట్లు మన్ననగా చూసి... చేతితో సైగ చేసి చూపిస్తూ ముందుకు వెళ్ళి నమస్కరించు కోండి అని అన్నట్లు పర్మిషన్ ఇచ్చేశారు. క్యూలైన్లు ఎందుకో ఆ సమయంలో నడవడం లేదు. ఆపేశారు. మా ఆవిడను రమ్మన్నాను. ఇప్పుడు ధైర్యంగా వచ్చింది. ఇద్దరం మనస్ఫూర్తిగా సంతృప్తిగా నమస్కరించుకుని... ఆ అధికారికి నవ్వు తోనే ధన్యవాదాలు చెప్పి...వెళ్ళొస్తాం... అని ఆత్మబంధువు కి చెప్పినట్టు నగుమోము తోనే చెప్పాను.. ఆయన కూడా ఎంతో దగ్గర వారికి అలాగే అని చెప్పినట్లు నవ్వారు. పుస్తకాలను మరింత భక్తితో పొదివి పట్టుకుని... ఆ చెంతలోనే మా సికింద్రాబాద్ రాష్ట్రపతి రోడ్డు లోని యజ్ఞయ్య అండ్ సన్స్ పెట్రోల్ బంక్ యజమాని చింతపల్లి సుబ్రహ్మణ్యం గారు కట్టించిన మా అతిథి గృహం వైపు అడుగులు వేశాను. మా ఆవిడ ఆశ్చర్యంగా నన్ను...నా పుస్తకాలను చూస్తుంటే... చూశావా...అది నా గొప్ప కాదు... పుస్తకాలది. వాటికి ఎంత విలువో గ్రహించావా...అన్నాను.. ఆమె మౌనంగా తలూపింది.
పుస్తకం అలా హస్త భూషణం అని నిరూపణ అయింది.
**ఇక పుస్తకం మస్తకానికి మంచి నేస్తం.** ఇక్కడ ఫొటోలో ఉన్న వారంతా మన గుడివాడలోని ప్రముఖ వైద్యులు. వీలున్నంత మేర ప్రతి శుక్రవారం వారాంతంలో బుక్ రీడింగ్ క్లబ్ పేరుతో మన డాక్టర్లు అందరూ తమ వృత్తి అలసటను దూరం చేసుకునేందుకు... మానసిక ఉల్లాసం కొరకు ఆనందం పరమానందం కలిగించే మంచి పుస్తకాలను సెలెక్ట్ చేసుకుని చదవడం అనే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్టర్ పొట్లూరి వంశీ ఈ గ్రూప్ ను క్రోడీకరించి సొంత ఖర్చుతో పుస్తకాలను స్వయంగా అందించటం... లేదా ఈ మధ్య పిడిఎఫ్ రూపంలో పంపించడం చేస్తుంటారు. ఆ పుస్తకం లోని గొప్ప అంశాలన్నీ అందరూ కలిసి తమ భావాలను వెల్లడిస్తారు. ఆ ప్రయత్నంలో ఎన్నో చక్కని చిక్కని జీవిత అనుభవాలు కథలు .. కథనాలు మన మస్తకానికి పరిచయం అవుతాయి. అంతే కాదు పుస్తక ప్రియుల స్వర్గం వేరే ఉంటుంది. మా ప్రిన్సిపాల్ డాక్టర్ యెర్నేని వెంకటేశ్వరరావు గారిది.. నాది అదే స్వర్గం.. మోక్షం.. మా ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి గారు నవ్వుల పొదరిల్లు కార్యక్రమానికి ఉపయోగపడే బాపు పుస్తకాలు, శ్రీరమణ పేరడీలు వంటి ఎన్నో పుస్తకాలు బహుమానంగా నాకు అందించే వారు. మా డాక్టర్ బండారు శ్యాం...మాటూరి రంగనాథ్, లేట్ జేసీ భాస్కర్, వావిలాల ఉమాపతి, డా భరద్వాజ శర్మ, చోడవరపు విజయకుమార్, లీనా చౌదరి, కాజా చక్రధర్, చలసాని శ్రీ కృష్ణ, డాక్టర్ పొట్లూరి వంశీ, ఆస్ట్రేలియా నుంచి సౌమ్య రాల్స్, డి. స్వాతి, వంశీ బావ, సుందర్ పవన్ బైండింగ్స్ ప్రేమ్ కుమార్, వసుధ,పారా అశోక్ కుమార్, మట్టా రాజా, ఆర్వీయల్ నరసింహారావు, డాక్టర్ దొడ్డపనేని ప్రసాద్.. ఆడిటర్ తుమ్మల రామ్మోహన్ రావు, పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, నీలి వెంకట రమణ, జేసీ మల్లిక్, నూకల లింగమూర్తి, చింతపల్లి వెంకట నారాయణ, మన్నె శ్రీనివాసరావు, తుమ్మలపల్లి వాణి కుమారి... మంగళగిరి ఆదిత్య ప్రసాద్, అప్పాజీ... దేవినేని మధుసూదనరావు, ఇలా చెప్పుకుంటూ వెళితే నా మస్తకానికి తగిన పుస్తక నేస్తాలను ప్రేమతో అందించే నేస్తాలు ఎందరో...
చిరిగిన చొక్కా తొడుక్కో- మంచి పుస్తకం కొనుక్కో....విజయవాడలో జరిగే బుక్ ఎగ్జిబిషన్ నాకు పుస్తకాలు పండుగ. చిరిగిన చొక్కానే కాదు... ఇంకా ఏమేమి తగ్గించుకోమన్నా తగ్గించుకోవడానికి సిద్ధమై వెళ్ళి పుస్తకాలు తెచ్చుకుంటూ ఉంటా..

**-డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది)**

## రహదారి భద్రతా నియమాలు పాటించండి - సురక్షితముగా ఇంటికి చేరండి : సిటీ వనమాడి.



**కాకినాడ :మార్చి 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాహనదారులు తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలను పాటించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వ రరావు(కొండబాబు) పేర్కొన్నారు. కాకినాడ ట్రాఫిక్-1 సిఐ ఎన్. రమేష్, 1 టౌన్ శాంతిభద్రతల సీఐ ఎమ్.నాగదుర్గారావు, ట్రాఫిక్ ఎస్సైలు బాలజీ,కిషోర్ కుమార్, కిషోర్ కుమార్ మరియు వారి సిబ్బందితో కాకినాడ జగన్నాధపురం కోకిల సెంటర్ నందు ద్విచక్ర వాహనదారులు,పాద చారులు,ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కొండబాబు మాట్లాడుతూ మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.రోడ్ దాటేటప్పుడు తప్పనిసరిగా కుడి వైపు మరియు వెడమ వైపు వచ్చు, వాహనముల రద్దిని గమనిస్తూ రోడ్ దాటాలని,సెల్ ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని,కార్లు నడిపేవారు తప్పని సరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని,ఆటో డ్రైవర్ లు పరిమితికి మించి స్కూల్ పిల్లలను, పాసెంజర్స్ ను ఆటో లో తీసుకుని వెళ్ళరాదని అన్నారు.ఇకపై ప్రతి స్కూల్స్, కాలేజీ లు మరియు పబ్లిక్ మీటింగ్ లలో ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహనా కల్పిస్తామని చెప్పినారు.అనంతరం హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్స్ పై వెళుతున్న వారిని ఆపి అభినందిస్తూ వారికి "గులాబీలు" మరియు "ఆపిల్స్" ను బహుమతిగా ఇస్తూ అభినందించడం జరిగినది.

## డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం

● వ్యవసాయ అధికారిణి రమాదేవి



**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** త్వరలోనే డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయాలని వ్యవసాయ అధికారిణి ఎన్ రమాదేవి అన్నారు. గురువారం గుడివాడ మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో రూరల్ మండలం పలు గ్రామల డిఆర్‌డిఏ, ఎపిసిఎన్ఎఫ్ సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారిణి రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం ఇకపై గ్రామ స్థాయిలో అమలు చేయాలన్నారు. సార్వత్రిక సూత్రాలు, ప్రకృతి వ్యవసాయం విధానాలపై పలు గ్రామల విఓఏ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి బి.అనంతలక్ష్మి, ఏఇఎ అనిత, ప్రదీఫ్, సాయి, గంగరాజు, రిబాక, లక్ష్మీ, అదర్శ రైతు పిచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్కినేని నాగేశ్వర రావు కళాశాల బి.కాం. విద్యార్థుల ప్రతిభ



**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ విజయవాడ వారు నిర్వహించిన 2కె.25 కామర్స్ ఫెస్ట్ లో అక్కినేని నాగేశ్వర రావు కళాశాల బి.కాం., బి.కాం. కంప్యూటర్స్ విద్యార్థుల ప్రతిభ.. స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాల బి.కాం. కంప్యూటర్స్ తృతీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు పి. మణికంట, ఎన్. భవాని మరియు కె. చందు, బిజినెస్ క్విజ్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, బి.కాం., విభాగాధిపతి శ్రీమతి ఎ.గ్రీష్మ, శ్రీమతి ఎం.కళ్యాణి, శ్రీమతి ఎస్.కవిత, శ్రీమతి వెన్నెల సంధ్య, శ్రీ బి.ప్రసన్న అధ్యాపకులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినంధించారు.

## 31వ తేదీ లోగా బకాయిలు చెల్లిస్తే 50 శాతం వడ్డీ రాయితీ..

**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను బకాయిలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సర బకాయిలను ఈ నెల 31వ తేదీలోగా చెల్లిస్తే ఆ బకాయిలు వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు పురపాలక కమిషనర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

**వాహనాలపై పార్కింగ్ ఫీజు.. :** గుడివాడ పురపాలక సంఘం పరిధిలోని వ్యాపార దుకాణాలు, షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్ల వద్ద సంబంధిత వినియోగదారులు కాకుండ ఇతర వాహన దారులు 30 నిమిషాల కంటే ఎక్కువ సమయం పార్కింగ్ చేస్తే రుసుము వసూలు చేస్తామని మున్సిపల్ కమీషనరు బి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు.

## టి.డి.పీ. నేత మాదినేని వెంకట్రావు ను సన్మానించిన హెూం మంత్రి అనిత..



**పెనుగంచిప్రోలు, మార్చి 27 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ నాయకులు మాదినేని వెంకట్రావు ను రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సన్మానించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 508 సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి గురువారం రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ సౌమ్య తో కలసి విచ్చేశారు. జగ్గయ్యపేట నియోజవర్గంలో పెనుగంచిప్రోలు మండలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తనవంతుగా మూడు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చిన మాదినేని వెంకట్రావును రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మరియు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య శాలువతో సన్మానించి,అభినందించినారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం గోపాల్ తాతయ్య పాల్గొన్నారు.

## ఎస్.సి. లకు నామినేట్ పదవులు రాలేదు

● హెూం మంత్రి అనిత కు వినతిపత్రం....



**పెనుగంచిప్రోలు, మార్చి 27 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం లో ఇంత వరకు ఎస్ సి లకు ఒక నామినేట్ పదవి కూడ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వ లేదని దీనిపైమన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, తో విద్యాశాఖ మంత్రి లోకేష్ తో మాట్లడి మన ఎస్ సి లకు న్యాయం చేయండి అన్ని ఎస్ సి. సెల్ నాయకులు జిల్లేపల్లి. సుదీర్ బాబు, తాటి. రామారావు. ఆధ్వర్యంలో హెూం మంత్రి అనిత కు వినతిపత్రం అందజేశారు.

## వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇనుకుల సద్భావన పర్యటన





**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** వాసవీ క్లబ్ వనితా విదర్భపురి ఆధ్వర్యాన అంతర్జాతీయ అధ్యక్షులు ఇనుకుల రామకృష్ణ సద్భావన పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విదర్భపురి కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దివ్యాంగులకు నెలసరి సరుకులు అదే విధంగా సీలింగ్ ఫ్యాన్ల బహుకరణ, పది మంది పేద మహిళలకు చీరెల పంపిణీ, పేద విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం, పుస్తకాల పంపిణీ, మజ్జిగ చలివేంద్రం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు చలువాది లక్ష్మీ సురేఖ, కార్యదర్శి బోండా ఉమ, కోశాధికారి గోకవరపు రోహిణి, ప్రాజెక్ట్ చైర్మన్ తాతా పద్మలత, నేత్రదాన ప్రోత్సాహకులు గాదే మోహన్‌బాబు, క్లబ్ నేతలు చలువాది సురేష్‌కుమార్, మాటూరి పద్మలత, గొడవర్తి నిర్మల, మాటూరి వెంకటలక్ష్మి, డా॥ రవి చంద్రం, నూకల శివజ్యోతి, రవ్వా శాంతి, గోళ్ళ పద్మలత, కటకం శ్రీ మహాలక్ష్మీ, రవ్వా జ్యోతి, జిల్లా సుధా రాణి, వి.రజని, వీరవెంకట రామ్మోహనరావు, వల్లంకొండ రమాదేవి, దింటకుర్తి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీ॥శే॥ పరిశే వాణిశ్రీ స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## మరణానంతరం మానవత ద్వారా దేహాన్నిదానం చేసిన డాక్టర్ కూరేళ్ళ



**హనుమాన్ జంక్షన్,మార్చి 27 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవతా స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా మరణానంతరము దేహ దానము చేసిన వారి సంఖ్య 7 చేరింది, గురువారం ఏలూరు రోడ్ లోని మానవతా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మానవతా పూర్వ అధ్యక్షుడు,డైరెక్టర్ , వెటర్నరీ డాక్టర్ అయిన కూరేళ్ల సుబ్బాచారి మరణానంతరము తన దేహాన్ని దానం చేయనున్నట్లు ధ్రువపత్రాలను మానవతా సెంట్రల్ కమిటీ సభ్యులు ఆలపాటి నాగేశ్వరరావు ద్వారా ఏలూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి అందించారు, మానవతా హనుమాన్ జంక్షన్ శాఖ నుండి గతంలో ముగ్గురు డైరెక్టర్లు, పూర్వాధ్యక్షులు అయిన మారుబోయిన కోటేశ్వరరావు,సూర్య నాగమణి దంపతులు, పొట్లూరి వెంకట శేషాచలం రమాకుమారి దంపతులు, వడ్డి రాజేశ్వరరావు,రాధా కుమారి దంపతులు మరణానంతరము దేహాలను దానం చేస్తున్నట్లుగతంలోనే ప్రకటించారు.ఐదుగురు ఏలూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి, ఇద్దరు ఆశ్రం మెడికల్ కాలేజీకి అందించారు.ఈ విషయంలో ఎన్నో మానవతా శాఖలకు ఆదర్శంగా ఉన్న హనుమాన్ జంక్షన్ శాఖను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవతా సెంట్రల్ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మానవత డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు. వీరంతా మరణానంతరం తన దేహాన్ని దానం చేసి ఆదర్శంగా నిలిచిన డాక్టర్ కూరేళ్ళ సుబ్బాచారిని అభినందించారు.

## ఏలూరు కాలువ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి

● సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ" ● కృష్ణా తూర్పు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. ఆంజనేయప్రసాద్ ను కలిసిన సాగునీటి సంఘాల సారధులు



**హనుమాన్ జంక్షన్, మార్చి 27 (వార్తాప్రభ) :** కృష్ణా తూర్పు డెల్టా పరిధిలోని కృష్ణా తూర్పు డివిజన్ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆంజనేయప్రసాద్ ఇటీవల బాధ్యతలు చేపట్టటం జరిగింది. ఈరోజు సాయంత్రం విజయవాడ జల వనరుల శాఖ సర్కిల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. ఆంజనేయప్రసాద్ ను సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కాకులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూలమొక్క అందజేశారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం రంగన్నగూడెం లోని సాగునీటి సంఘాల సమాఖ్య క్యాంపు కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఆంజనేయప్రసాద్ సమావేశమై ఏలూరు కాలువ పరిధిలో ఆయకట్టుదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఏలూరు కాలువ పరిధిలోని గుర్రపుడెక్కను ఈ వేసవి కాలంలోనే తొలగించాలని, ఎనికేపాడు దగ్గర బుడమేరు అండర్ టన్నెలు వెడల్పుచేసి అధిక వర్షాల సమయంలో ఏలూరు కాలువ కట్టలు తెగకుండా బలోపేతం చేయాలని, కాలువ నీటి నిర్వహణా సామర్థ్యాన్ని పూర్తి డిశ్చార్జి కెపాసిటీతో పెంచాలని, అట్లాగే చివరి ప్రాంతంలో వున్న పెరికీడు-1, పెరికీడు- 2 డ్రైన్లను పూడిక తీయటానికి చర్యలు తీసుకోవాలని ఆయకట్టు పరిధిలోని నాన్- నోటిఫైడ్ డ్రైన్ లు కూడా ఉపాధి హామీ పథకం క్రింద పూడిక తీయటానికి చర్యలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆయన దీనిపై స్పందిస్తూ ఈ విషయాన్ని జలవనరుల శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆయకట్టుదారులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు లింగం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శూన్య పేదరికం లక్ష్యంగా పి4



**అమలాపురం,మార్చి 27 (వార్తాప్రభ) :** ప్రభుత్వ,దాతల, ప్రజల భాగస్వామ్య పథకమైన పి4 కార్యక్రమానికి కోనసీమ జిల్లా నుండి 280 మంది లబ్ధిదారులను ఉగాది రోజున అమరావతి పంపనున్నట్లు జిల్లా కలెక్టరు ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి4 కార్యక్రమాల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ పీ4 విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్ట నున్నట్లు తెలిపారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల నుండి ఏడు బస్సులను ఏర్పాటు చేసి ఒక్కొక్క బస్సులో 40 మంది లబ్ధిదారులను అమ రావతికి పంపనున్నట్లు తెలిపారు పేదరికంలో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థిని విద్యార్థులు, రైతులు,వేతన జీవులను,నాలుగు కేటగిరీలుగా విభజించి 20% ప్రాతిపదికన వెరసి 280 మందిని పంపనున్నట్లు తెలిపారు జిల్లాకు నోడల్ అధికారిగా కొత్తపేట ఆర్డీఓ శ్రీకర్ ను నియమించారన్నారు. సిపిఓ మొబిలైజేషన్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారని డి ఎల్ డి వో కొత్తపేట డ్వామా పిడి డి ఆర్ డి ఏపీడి, వ్యవసాయ అధి కారి లబ్ధిదారులను ఎంపిక చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో లబ్ధిదారులకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడి, పులిహార,అల్పాహారం వసతులు ఉగాది సాంప్రదాయ బద్దంగా ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాట్ల కొరకు గన్నవరంలో ఒక ఉప తహాశీల్థారు, మరొక ఉప తహాశీల్దారు వేదిక వద్ద నియమించాలన్నారు. వేడుకలు అమరావతిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిర్వహిస్తారన్నారు. వేడుకలు ముగిసిన పిదప రాత్రి భోజనం వేదిక వద్దే ఏర్పాటు చేస్తారని తదుపరి బస్సులు తిరుగు ప్రయాణం అవుతాయని తెలిపారు. ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వా మ్యం పి 4 తో ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి అందుతుందన్నారు.అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన పేదరిక నిర్మూలన కార్యక్రమం పి-4 పాలసీ అన్నారు.ఈ పథకం ప్రతి కుటుంబంలో పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా,సామాజి కంగా బలోపేతం చేయడానికి ఉద్దేశింపబడిందన్నారు. ఈ విధానంలో ఆర్థికంగా పరి పుష్టిగా ఉన్న పది శాతం వారి సహకారం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం పేదలకు ఆర్థిక సాధికారతతో జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా సర్వే జరిగింద న్నారు లక్షల కుటుంబాల్లో ఎంపిక చేసిన కొన్ని కుటుంబాలను జీఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది సర్వే చేశారన్నారు సంబంధిత సిబ్బంది గ్రామ సభ ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించారన్నారు ఈ సర్వే అదనపు సంక్షేమ పథకం మాత్రమేనని. ఈ సర్వే ఇతర సంక్షేమ పథ కాలపై ప్రభావం ఉండదన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి ఇప్పుడు ఇస్తున్న ఏ పథకం ద్వారా రద్దు చేయరనీ జీ ఎస్ డబ్ల్యూ ఎస్ ఉద్యోగులు సర్వే కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించిందన్నారు. ఈ సర్వేను కుటుంబ యజమాని అను మతితో మాత్రమే చేశార న్నారు. సర్వేలో మొబైల్ యాప్ ద్వారా ప్రతి కుటుంబం నుంచి 27 ప్రశ్నలకు సంబంధించి వివరాలు సేకరించారన్నారు. ఈ సర్వే పరిధి లోకి వచ్చే కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్ లేని వారు,తాగునీరు అందు బాటులో లేనివారు, బ్యాంకు వ్యక్తిగత ఖాతా లేనివారు, కుటుంబంలోని వ్యక్తులకు ఎటువంటి సంపాదన,ఆదాయ వనరులు లేనివారు, గ్యాస్ కనెక్షన్ లేనివారు, పక్కా ఇల్లు లేనివారు అర్హులుగా గుర్తించారని అదేవిధంగా మౌలిక సదుపాయాలైన టెలివిజన్, ఫ్రిడ్జ్, ఏసీ, ల్యాప్ టాప్ వంటి గృహోపకరణాలు లేనివారు మాత్రమే అర్హులుగా ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. సామాజికంగా,ఆర్థికంగా పైన వున్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున వున్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పి4 విధానం లక్ష్యమని వివరించారు. తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఎదిగేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టరు టి.నిషాంతి,డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు అఖిల శ్రీకర్, సిపిఓ వెంకటేశ్వర్లు,డ్వామా పిడి ఎస్. మధుసూదన్, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీ కే పీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో పర్యటిస్తున్న గ్రామ సర్పంచ్ దంపతులు



**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీరు వాడుక నీరు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వార్డులలో బోర్లు మరియు త్రాగునీరు పంపులు పనితీరు గురించి గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు పర్యటిస్తూ ప్రజలను అడిగి తెలుసుకుంటున్నారు. శాలివాహన వీధిలో బోరు సెట్ సామాగ్రి మొత్తం శిధిలం కావడంతో యుద్ధ ప్రాతిపదికన పునర్జీవం కల్పించడం జరిగింది. వార్డు ఆడపడుచులు సర్పంచ్ పంపు ప్రారంభించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ లకు%శీ% పవన్ కుమార్ పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రాలు అందజేత



**అమలాపురం,మార్చి 27 (వార్తాప్రభ) :** హైదరాబాదులోని తుక్కు గూడకు చెందిన పాక్స్ కాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ పోస్టులకు వికాస ఆధ్వర్యంలో కంపెనీ మానవ వనరుల అధికారుల ద్వారా నిర్వహించిన జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకులతో నిర్వహించారని జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన 16 మంది అభ్యర్థులకు కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ వారి చేతుల మీదుగా ఉద్యోగ నియమాకపు ఉత్తర్వులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల పాలిట వరంగా వారి ప్రగతికి, భరోసా దిక్సూచిగా వికాస నిలుస్తోంద న్నారు. విద్యార్థి దశ నుండే ఉద్యోగాన్వేషణ ప్రారంభించి ప్రతిభకు మరింత పదును పెడుతూ నైపుణ్యాలను పెంపొందించుకొని లక్ష్య సాధన దిశగా ఆశయాన్ని చేరుకుంటూ మంచి ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకోవాలని సూచించారు. నేటి ఆధునిక యుగంలో సాంకేతికంగా వస్తున్న మార్పులను అన్వయిం చుకుని అందిపుచ్చుకో వడంతో పాటు ఏ ఉద్యో గానికైనా భావవ్యక్తీకరణ, నైపుణ్యాలు,కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసర న్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల యువతీ యువకుల ప్రగతికి వికాస ఉద్యోగ అవకాశాలు కల్పన విభాగం చేస్తున్న కృషిని ఆయన అభినం దించారు. ఈనెల మొదటి వారంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన 20 మంది అభ్యర్థులు కంపెనీ ఉద్యోగాలలో విధులు నిర్వహిస్తున్నారని వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ వెల్లడించారు. ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థులు కూడా ఈ నెల 24వ తేదీ సోమవారం కంపెనీలో జాయిన్ కావడానికి సిద్ధంగా ఉన్నారని రమేష్ తెలిపారు. ఉద్యోగాలలో జాయిన్ అయిన 36 మందికి ఉద్యోగాలలో నిలదొక్కుకునేందుకు మార్గనిర్దేశం చేయడంతో పాటు యోగ క్షేమాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యత కంపెనీ మానవ వనరుల అధికారులు వహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ కాన్ కంపెనీ హెచ్ ఆర్. శ్రీకాంత్ వారి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం..



**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** గురువారం గుడివాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రసూల్ ఖాన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందచేశారు. గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందిన గుడివాడ పట్టణం 11వ వార్డు చెందిన రసూల్ ఖాన్ (35) కుటుంబ సభ్యులకు లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం 35,000 రూపాయలు (చెక్కు రూపం) లో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆడుసుమిల్లి శ్రీనివాస్, సెక్రటరీ గోళ్ళ శివ, సభ్యులు అద్దాల నాని, రఘు, మణికంఠ, రాము, ఆనంద్, మరియు లారీ ఓనర్స్, టిడిపి 11వ వార్డు అధ్యక్షుడు సయ్యద్ జబీన్, మైనార్టీ నాయకులు బిస్మిల్లా, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపీపై అవగాహన సదస్సు..



**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** "ఆధునిక ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపీ ద్వారా దీర్ఘకాలిక నొప్పిని అర్థం చేసుకోవడం మరియు తగ్గించుకోవడం" అనే అంశంపై అవగాహన సెమినార్‌ను రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ జి.వి.పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపిస్ట్ డా॥ వి.ప్రేమ్ కుమార్ (అడ్వాన్స్ ఇంటిగ్రేటెడ్ మాన్యువల్ థెరపిస్ట్, విజయవాడ) గారు దీర్ఘకాలిక నొప్పి యొక్క కారణాలు, బయోమెకానిక్స్ యొక్క ప్రాముఖ్యత మరియు సమర్థవంతమైన చికిత్సా విధానాలపై విలువైన సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, సెక్రటరీ జి.కిరణ్ బాబు, కౌన్సిలర్ జి.బాబు శ్రీకర్ మరియు సభ్యులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శేరికల్వపూడి ఉపసర్పంచ్‌గా గోగులమూడి..




**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరు మండలంలోని శేరికల్వపూడి ఉపసర్పంచ్ ఎన్నిక కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో శేరికల్వపూడి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా తెలుగుదేశం పార్టీ కి చెందిన గోగులమూడి వెంకటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. తెలుగుదేశం పార్టీ కి నలుగురు సభ్యులు ఉండగా వైసీపీ కి నలుగురు సభ్యులు ఉన్నారు. ఒప్పందం లో భాగంగా వైసీపీ కి చెందిన మరొకరికి ఉపసర్పంచ్ గా అవకాశం కల్పించడానికి వైసీపీ కి చెందిన ఉపసర్పంచ్ ని రాజీనామా చేయించారు. వైసీపీ కి దక్కల్సిన ఉపసర్పంచ్ పదవి వైసీపీ కి చెందిన నలుగురు సభ్యులు టీడీపీ సభ్యురాలు కి మద్దతు ఇవ్వడంతో ఉపసర్పంచ్ పదవి టీడీపీ కైవసం చేసుకొంది.

## విఘ్నేశ్వరస్వామి మండపం నిర్మాణానికి విరాళాలు

**గుడివాడ,మార్చి 27 (వార్తాప్రభ) :** స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసియున్న విఘ్నేశ్వరస్వామి వారీ దేవస్థానం అభివృద్ధిలో భాగంగా చెందిన స్వామివారి కాలక్షేప మండపంనకు ఐరన్ మెష్‌లో వారే స్వంతంగా తయారు చేయించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్‌లకు అంజేయున్నారు. ఈ మొత్తంలో బొమ్మిశెట్టి రామసుబ్బారావు గుప్తా రూ॥ 6,000లు, విశ్వనాథుని నాగేశ్వరరావు రూ॥ 9,000లు, కీర్తిశేషులు కపిలవాయి రవిశాస్త్రి జ్ఞాపకార్థం ఆయన కుమారులు రూ॥ 7.200లు విరాళంగా అందజేశారని ఈ.ఓ. తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



మెగాస్టార్ చిరంజీవి వారసుడు కొణిదల రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం 58 వ డివిజన్ లో పవన్ కళ్యాణ్ వీరాభిమాని జనసైనికుడు మురళీ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం.
-విజయవాడ,మార్చి 27 (వార్తాప్రభ) :

# పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకాన్ని పెంచే లక్ష్యంగా పల్లెనిద్ర

● జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు, ఐపిఎస్




**కృత్తివెన్ను,మార్చి 27 (వార్తాప్రభ) :** ప్రజలు శాంతియుత జీవనం లో కొనసాగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాలలో పల్లెనిద్ర చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శ్రీ ఆర్ .గంగాధరరావు, ఐపిఎస్ తెలిపారు బంటుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లేశ్వరం గ్రామంలో ఎంపియుపి స్కూల్ నందు ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి పల్లెనిద్ర చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా గ్రామాల్లో రాత్రి బస చేసి, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ, వారితో పోలీస్ శాఖ యొక్క కార్యచరణలు, సమస్య వస్తే ఏ విధంగా సహాయం పొందాలి అనేది విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ప్రజలు గొడవలకు, ఘర్షణకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని, గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ, రాజకీయాలకు అతీతంగా ఉండి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పల్లెనిద్ర ద్వారా ప్రజలకు పోలీసుల సేవలు మరింత దగ్గరయ్యేలా చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. పోలీసుల సేవలను అందుబాటులో ఉంచుతూ, గ్రామ స్థాయిలో నేరాలు, సమస్యాత్మక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు నిర్వహించారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా సమస్యాత్మక గ్రామాల్లో నిఘాను మరింత పటిష్టం చేసి, శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఉన్నారని, వారి సేవలను నిర్భయంగావినియోగించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా నేర నివారణలో ప్రజలను భాగస్వాములుగా మార్చేందుకు "పల్లె నిద్ర" ఒక గొప్ప వేదికగా మారుతోంద ని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు బందర్ డి.ఎస్.పి సిహెచ్ రాజా ఇన్స్పెక్టర్ సిహెచ్ నాగేంద్రప్రసాద్ గ ఎస్ఐ గణేష్ కుమార్ పోలీస్ సిబ్బంది గ్రామస్థులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి మండలానికి విస్తరించి, అన్ని గ్రామాల్లో పోలీసులు – ప్రజలు కలిసి నేర రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేద్దామని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# వైసీపీ నుంచి జనసేనకు రూరల్ పీఠం

● కాకినాడ రూరల్ ఎంపీపీగా అనంతలక్ష్మి



**కాకినాడ, మార్చి 27 (వార్తాప్రభ) :** గడిచిన 10 నెలల కాలంలో ప్రభుత్వం చేపట్టిన అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు,అభివృద్ధి పనులను చూసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని దాంట్లో భాగంగానే కాకినాడ రూరల్ మండలం అభివృద్ధి కోసం వైసీపీకి చెందిన పలువురు ఎంపీటీసీ సభ్యులు జనసేన పార్టీలో చేరారని అందువల్ల కాకినాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్ష పదవిని కైవసం చేసుకున్నట్లు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల అధికారిగా డ్రామా పీడీ అడపా వెంకటలక్ష్మి, ఎన్నికల అబ్జర్వర్గా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో రూరల్ మండలానికి చెందిన మొత్తం18 మంది సభ్యులు గాను పదిమంది హాజరయ్యారు. 8 మంది వైసీపీ ఎంపీటీసీలు గైర్హజరయ్యారు. ఎంపీపీ ఎన్నికల్లో భాగంగా పండూరు–1 ఎంపీటీసీ నందిపాటి అనంతలక్ష్మి ఎంపీపీ అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేశారు. అనంతలక్ష్మి నామినేషన్ను ఎంపీటీసీలు నందిపాటి శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్లు ప్రతిపాదించారు. ఎన్నిక సమావేశానికి మొత్తం పదిమంది సభ్యులు హాజరు కాగా కేవలం ఒకరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో ఎంపీపీగా నందిపాటి అనంతలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెంకటలక్ష్మి ప్రకటించారు. అనంతరం ఎన్నిక ధ్రువపత్రాన్ని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి నూతన ఎంపీపీ అనంతలక్ష్మికు అందజేశారు. అనంతరం ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని గ్రామాల అభివృద్ధి జరుగుతున్న విధానానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారని నానాజీ చెప్పారు. అందులో భాగంగానే గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికైన కొంతమంది ఎంపీటీసీ సభ్యులు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు సంతృప్తి చెంది తమ గ్రామాలను సైతం అభివృద్ధి చేసుకోవాలని లక్ష్యంగా జనసేన పార్టీలో చేరారని దీంతో ప్రస్తుతం ఖాళీగా ఉన్న కాకినాడ రూరల్ ఎంపీపీ అభ్యర్థిగా జనసేన పార్టీ ఎంపీటీసీ నందిపాటి అనంతలక్ష్మి పోటీ చేశారని సభ్యుల మద్దతుతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నూతన ఎంపీపీకి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు అనంతరం నూతన ఎంపీపీ, సభ్యులు పెద్ద ఎత్తున బాణాసంచాతో ఊరేగింపుగా ఎంపిడిఓ కార్యాలయం నుండి జనసేన పార్టీ కార్యాలయం వరకు వెళ్లారు. ఈ సమావేశంలో రూరల్ ఎంపిడిఓ పసుపులేటి సతీష్, ఈఓ పిఆర్డి రామాంజనేయులు, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# 48 గంటలలో అధిష్టానం సస్పెండ్ చేయకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా

● తిరువూరు ఎమ్మెల్యే శ్రీనివాసరావు





**విస్సన్నపేట,మార్చి 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఏ ఆడపడుచుకైనా ఎవరైనా అన్యాయం చేస్తేనే తాను సహించనని అలాంటిది తన తిరువూరు నియోజకవర్గానికి చెందిన గిరిజన మహిళను వేధించిన వ్యక్తి కావటం తాను అసలు ఊరుకోనని తిరువూరు శాసనసభ్యులకు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. తమ పార్టీ సంబంధించిన వ్యక్తి కావడంతో సస్పెండ్ చేయమని పది రోజుల క్రితం సాక్షాదారులతో నాయకత్వానికి చెప్పినట్లు మీడియా సమావేశంలో ఆయన చెప్పారు. ఏ కొండూరు నా మండలానికి చెందిన టిడిపి నాయకుడు ఆర్ రెడ్డి ఎంపీ కార్యాలయంలో ఒకరికి నాలుగు ట్రాక్టర్లు ఇచ్చినట్టు తెలిసిందని వాస్తవానికి ఒక ట్రాక్టర్ ఇచ్చినట్టు తన దర్యాప్తులో తేలింది అన్నారు. ఒక గిరిజన మహిళకు రుణం ఇప్పిస్తానని ఏది అడిగినా కాదనకూడదు అనే లోతైన మాటలు అనటం దురదృష్టకరమన్నారు. తమ బాధను చెప్పుకునేందుకు తమ నియోజకవర్గ కార్యాలయానికి వస్తున్న గిరిజన మహిళలను వైసీపీ నాయకుల అడ్డుకోనటం విచిత్రంగా ఉన్నదన్నారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలి అడుగు పెట్టింది ఏ కొండూరు మండలంలో అని నన్ను ప్రప్రథమంగా ఆదరించింది కూడా గిరిజన ఆడపడుచులేనని పది రోజులుగా న్యాయం కోసం ఎదురు చూశానని ఎంపీ కి పార్టీ అధ్యక్షునికి నియోజకవర్గ పరిశీలకునికి అందరికీ సాక్షాదారాలతో తెలియజేసిన స్పందించలేదని ఇప్పటివరకు వేసి ఉన్నానని 48 గంటలలో గిరిజన మహిళను బాధించిన వ్యక్తిని సస్పెండ్ చేయకపోతే తాను ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తానని గిరిజన ఆడపడుచుల సమక్షంలో ఎమ్మెల్యే చెప్పి ఆంధ్ర రాష్ట్రం ఉలిక్కిపడేలా ప్రతి ఒక్కరి చూపు తిరువూరు నియోజకవర్గం వైపు చూసేలా ఎమ్మెల్యే శ్రీనివాసరావు సంచలనం సృష్టించారని సర్వత్ర అనుకుంటున్నారు. తెలంగాణ నుండి ఆంధ్ర రైతులకు నీళ్లు వచ్చేందుకు తాను ఎంతో కష్టపడ్డానని సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తిరువూరు ఎమ్మెల్యే వస్తే నాగార్జునసాగర్ సాగునీరు ఇవ్వొద్దని స్థానిక నాయకులు చెప్పారని నాకు ప్రజలలో మంచి పేరు వస్తుందని చెప్పారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం తిరువూరులో జరిగిన మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మెగాస్టార్ అభిమానిగా ఎమ్మెల్యే రక్త దానం చేయడం జరిగింది.

# ఆంధ్రస్ ఆర్టు ఫెస్టివల్ ను విజయవంతం చేయండి

● బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ ప్రసన్నశ్రీ, కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి



**రాజానగరం,మార్చి 27 (వార్తాప్రభ) :** సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో ఈ నెల 4న జరుగుతున్న ఆర్టు ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీకి ఏపీ సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి హాజరై వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఈ నెల 4న అమరావతి చిత్రకళ వీధి పేరుతో ఆంధ్రస్ పోస్టు వైబ్రెంట్ ఆర్టు ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్,సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్,డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ హాజరవుతారని విశ్వవిద్యాలయం తరుపున వీసీ హాజరు కావాలని ఆహ్వానం పలికారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు,ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల తరపున విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వీసీ మాట్లాడుతూ సృజనాత్మకతను వెలికితీయడానికి సాంస్కృతిక శాఖ నిర్వహిస్తున్న ఆంధ్రస్ ఆర్టు ఫెస్టివల్, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో నిర్వహించడం హర్షనీయమన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆంధ్రస్ ఆర్టు ఫెస్టివల్ లో విశ్వవిద్యాలయం, కళాశాలల విద్యార్థులకు ఆర్టు ఎగ్జిబిషన్ లో ఉచితంగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. విశ్వవిద్యాలయం తరపున ఆర్టు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విద్యార్థులు పి.ఆర్.వో ఆనంద్ ను సంప్రదించాలన్నారు. మన ప్రాంతంలో జరిగే ఆంధ్రస్ ఆర్టు ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని వీసీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రమణేశ్వరి, డా.రాజరాజేశ్వరి దేవి, పి.ఆర్.వో.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ హుండిల ఆదాయం
# రు.87 లక్షల 48 వేల 911/-



**పెనుగంచిప్రోలు, మార్చి 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్యస్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో ని భక్తుల చే సమర్పించబడిన 52 రోజుల హుండీల ఆదాయం 87లక్షల 48 వేల 911/ రూపాయలు రాగ విదేశీ నగదు U S A - 202,Euro:10,NZL:5pounds%:20, మిశ్రమ బంగారం 000–035– 500, మిశ్రమ వెండి 000–6–000, వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి, డిప్యూటీ కమిషనర్, కిశోర్ కుమార్ తెలిపారు, అలాగే జిల్లాదేవాదాయ ధర్మదాయ శాఖ విజయవాడ వారు డిప్యూటీ చేయాబడిన జూపూడి గ్రూఫ్ టెంపుల్ కార్యనిర్వాహాధికారి బి. రవీంద్రబాబు పర్యవేక్షణ లో హుండీల లెక్కింపు నిర్వహించిన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ జంగాల. శ్రీనివాసరరావు, ఏ ఎస్ ఐ. శంకర్, వివిధ సేవా సమితి మహిళ లు, బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, హోంగార్డ్స్ భక్తులు పాల్గొన్నారు.

# తగ్గేదేలే..?

● జన సైనికులు ● వర్మ అభిమానులు
● మళ్లీ బయటపడ్డ డిష్యుం.. డిష్యుం...



**పిఠాపురం,మార్చి 27 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తెలుగుదేశం, జనసేన పార్టీల పొత్తు ధర్మం ఒకలా ఉంటే, దానికి భిన్నంగా పిఠాపురం నియోజకవర్గంలో ఉంటుంది.పిఠాపురంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ను కాపాడుకుంటూ వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మకు, పొత్తు ధర్మంలో భాగంగా టికెట్ రాకపోవడం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేయడంతో దీనికి బీజం పడింది.అప్పటి నుండి ఏదోక రూపంలో జన సైనికులకు,వర్మ అభిమానులకు మధ్య దుమారం చెలరేగుతూనే వస్తుంది.తెలుగుదేశం పార్టీ అధిష్టానం వర్మను బుజ్జగిస్తున్నప్పటికీ, వర్మ అభిమానులను మాత్రం కట్టడి చేయలేకపోతోంది. పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ దృష్టిలో వర్మ ఉన్నారా..? అనే సందేహం, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు సదరు వేదికలను చూస్తే అర్థం అవుతుంది.పొత్తు ధర్మంలో భాగంగా, ఇరు పార్టీలు అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకోవాల్సి ఉండగా, ' ఎవరికి వారే యమునా తీరే..' అన్న చందాన, ఇరు పార్టీ ఇన్చార్జులు వ్యవహరిస్తున్నారు.జనసేన పార్టీ నాయకులు కూడా కలుపుకుని వెళ్లడంలో విఫలం అవుతున్నారనే, వాదనలు వినిపిస్తున్నాయి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకానొక సమయంలో మాజీ ఎమ్మెల్యే వర్మను అభినందించడం, సీటు విషయంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలపడం జరిగినప్పటికీ, ఆ గౌరవం మాటల్లోనే తప్ప చేతల్లో కనపడలేదు.సోషల్ మీడియా వేదికగా వర్మపై సైనికులు వేసిన వ్యంగ్య బాణాలే దానికి నిదర్శనం. ఏది ఏమైనప్పటికీ మాజీ ఎమ్మెల్యే వర్మ అభిమానులు మాత్రం నివురుగప్పిన నిప్పులు వలె ఉంటున్నారు.నియోజకవర్గంలో తమ నాయకుడికి సరైన గౌరవం దక్కడం లేదనే నిరుత్సాహంలో వారిలో ఉంది.

**జనసేన దృష్టిలో వర్మ ఉన్నారా..?..** జనసేన దృష్టిలో పొత్తు మిత్రుడు,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఉన్నారా...? అనే సందేహం వర్మ అనుచరులలో కలుగుతుంది. పిఠాపురం నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా అనుభవం ఉన్న వర్మను, జనసేన పార్టీ ఎందుకు సమన్వయం చేసుకోవడం లేదనే ప్రశ్న ప్రజలలో కలుగుతుంది.వర్మను స్థానిక జనసేన పార్టీ ఇన్చార్జ్ ఆహ్వానించడం లేదా..? ఆహ్వానం అందిన వర్మ వెళ్లడం లేదా..? అనే ప్రశ్నలకు జవాబులు దొరకడం లేదు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఈ విషయాలను పట్టించుకోకపోవడంతో జన సైనికులకు, వర్మ అభిమానులకు మధ్య సఖ్యత కుదరడం లేదు.దీనికి చక్కటి ఉదాహరణగా.. పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో బుధవారం జరిగిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం కార్యక్రమంలో తేదేపా, జనసేన నాయకులు మధ్య జరిగిన ఘర్షణ చెప్పుకోవచ్చు.పిఠాపురం జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ను తేదేపా నాయకులు అడ్డుకుని,మాజీ ఎమ్మెల్యే వర్మను కార్యక్రమానికి ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.తీవ్ర ఉద్రిక్తత నడుమ రిబ్బన్ కటింగ్ అనంతరం మధ్యలోనే కార్యక్రమం నుండి ఆయన వెనుతిరగడం జరిగింది.ఇప్పటికైనా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన సైనికులకు, వర్మ అభిమానులకు మధ్య సఖ్యత ఏర్పడేలా చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో కూటమి శ్రేణులపై ప్రజలకు విశ్వాసం కోల్పోతుందనే చెప్పాలి.

# ప్రలోభ పెట్టి విజయం సాధిస్తే అది విజయం కాదు..

● కూటమి ప్రభుత్వం నియంతృత్వ ధోరణి ప్రజలు హర్షించరు ● రూరల్ జెడ్పిటిసి నురుకుర్తి రామకృష్ణ



**కాకినాడ రూరల్,మార్చి 27 (వార్తాప్రభ) :** రూరల్ మండలం 18 ఎంపీటీసీ స్థానాలు గాను వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 15 మంది సభ్యులు ఉండగా జనసేన పార్టీ ఏ విధంగా ఎంపీపీ విజయం సాధిస్తుందని కేవలం తమ పార్టీ సభ్యులను భయపెట్టి, ప్రలోభాలకు గురిచేసి ఈ ఎన్నికల్లో ఎంపీపీగా విజయం సాధించామని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వం నియంతృత్వ ధోరణికి అద్దం పడుతుందని రూరల్ మండలం జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నురుకుర్తి రామకృష్ణ( కిట్టు )ఎద్దేవా చేశారు. రూరల్ మండలం ఎంపీపీ ఎన్నిక అనంతరం స్థానిక మాజీ శాసనసభ్యులు లు కురసాల కన్నబాబు స్వగృహం వద్ద జడ్పిటిసి కిట్టు ,రూరల్ మండలం ఎంపిటిసి సభ్యులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ మండలం 18 ఎంపీటీసీ స్థానాలు గాను వైసిపి పార్టీ 15 స్థానాలు గెలుచుకుందని జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం అప్పటి ఎంపీపీగా గోపిశెట్టి పద్మజ బాబ్జి ఎన్నికయ్యారని అనంతరం జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం గోపిశెట్టి పద్మజ బాబ్జి రాజీనామా చేశారని తరువాత పుల్ల కోటేశ్వరరావు ఎన్నిక కావలసి ఉందని అయితే తమలో ఉన్న సభ్యులను కూటమి ప్రభుత్వ నాయకులు భయభ్రాంతులకు గురిచేసి ప్రలోభాలకు గురి పెట్టి ఏడుగురు సభ్యులను వారి పార్టీలో చేర్చుకున్నారని ఇలా చేర్చుకుని నేడు ఎన్నిక నిర్వహించి ఎంపీపీ తాము విజయం సాధించామని చెప్పుకోవడం దారుణమన్నారు. ఈ అప్రజా స్వామిక ఎన్నికల్లో తమ 8 మంది సభ్యులు పాల్గొనకుండా వాకౌట్ చేయడం జరిగిందని మిగిలిన సభ్యులతో వారు ఎన్నిక నిర్వహించుకున్నారన్నారు. కాకినాడ రూరల్ మండలంలో ఇలాంటి సాంప్రదాయం ఇప్పటివరకు లేదని నేడు కూటమి ప్రభుత్వం సాంప్రదాయాలకు వ్యతిరేకంగా కేవలం రాజకీయ దురుద్దేశంతో ఇలా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గోపిశెట్టి పద్మజ బాబ్జి,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

# రంగస్థలం కళాకారునికి గౌరవ సత్కారం



**జి.కొండూరు,మార్చి 27 (వార్తాప్రభ) :** ప్రపంచ రంగస్థలం దినోత్సవం సందర్భంగా పౌరాణిక నాటక కళాకారుడు తిరుపతిరావు కు స్థానిక తెలుగు పండితులు కవి డాక్టర్ పెదగమళ్ళ నాగరాజు ఆధ్వర్యంలో గౌరవ సత్కారం లభించింది.నేటి కంప్యూటర్ కాలంలో నాటక రంగాన్ని బ్రతికిస్తున్న కళాకారులు నిజంగా ఎంత గొప్పవారని నాగరాజు కొనియాడారు. కళాకారులను గౌరవించుకోవడం మన కర్తవ్యం అన్నారు.తెలుగు భాష ఔన్నత్యాన్ని దశ దిశల వ్యాపింప చేయటానికి నాటకాలు తోడ్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పజ్జూరు సురేంద్రబాబు, జనసేన పార్టీ నాయకుడు పులిపాక ప్రకాష్ బాబు, పి.పద్మావతి,నాగరాణి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యాలయంలో
# యాదవ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు



**మంగళగిరి,మార్చి 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆఫీసు లో యాదవ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ప్రమాణస్వీకారానికి సంభందించిన ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం ప్రమాణ స్వీకారం ఏర్పాట్లను చైర్మన్ నర్సింహ యాదవ్ డైరెక్టర్లు బత్తుల నాగేశ్వర రావు యాదవ్, తాడిబోయిన భాస్కర్ యాదవ్, పెనుబోయిన మహేష్ యాదవ్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, ఇప్పిలి జగదీష్ యాదవ్, జనిగర్ల నాగరాజు యాదవ్ లు మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు, టీడీపీ అధికార ప్రతినిధి యలగాల నూకనమ్మ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, మరక శ్రీనివాసరావు యాదవ్, నమ్మి భాను ప్రకాష్ యాదవ్ లతో సమావేశమయ్యారు.

# పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి పై
# సి.బి.సి.ఐ.డి. చే ఎంక్వయిరీ చేయాలి

● హ్యూమన్ రైట్స్ మాజీ వైస్ చైర్మన్ పాస్టర్ పిడియాల బుజ్జి బాబు డిమాండ్.



**కంచికచర్ల,మార్చి 27 (వార్తాప్రభ) :** క్రైస్తవ మత ప్రచారకులు పగడాల ప్రవీణ్ అనుమానాస్పద మరణము పై సిబిసిఐడితో సమగ్ర జరిపించాలని హ్యూమన్ రైట్స్ మాజీ చైర్మన్ పాస్టర్ మిరియాల బుజ్జి బాబు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ మరణం పట్ల క్రైస్తవ సంఘాలలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. క్రైస్తవ మత ప్రచారకుడనే కారణంగా పాస్టర్ ప్రవీణ్ హత్యకు గురైనట్లు క్రైస్తవ సంఘాలు ఆరోపిస్తున్నాయని బుజ్జి బాబు తెలిపారు. ప్రవీణ్ మృతి పై సి బి సి ఐ డి చే సమగ్ర దర్యాప్తు జరిపించి, నిజా నిజాలు నిగ్గు తేల్చాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పాస్టర్ ప్రవీణ్ హఠాత్ మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని బుజ్జి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు బుజ్జి బాబు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో నిష్పక్షపాతంగా విచారణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రవీణ్ పాస్టర్ కుటుంబానికి రక్షణ, క్రైస్తవ మత ప్రజలకు రక్షణ కల్పించేలా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి బుజ్జి బాబు విజ్ఞప్తి చేశారు.

# ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక పై ఏకీకృత సమావేశం...



**కృత్తివెన్ను,మార్చి 27 (వార్తాప్రభ) :** రాబోయే ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక గురించి సేంద్రియ వ్యవసాయ సిబ్బందికి, వ్యవసాయ శాఖ సిబ్బందికి, సేంద్రియ వ్యవసాయ శాఖ సిబ్బందికి ,డ్వాక్రా సిబ్బందికి ఏకీకృత కార్యాచరణ సమావేశం బుధవారం బంటుమిల్లి వెలుగు కార్యాలయంలో జరిగింది. సమావేశం లోబంటుమిల్లి వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణ మరియు కృత్తి వెన్ను వ్యవసాయ శాఖ అధికారిని జెన్నీ లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై పి ఎం డి ఎస్ (32 రకాల విత్తనాల కిట్) గురించి మరియు 365 రోజులు భూమి ద్వారా కలిగే ఉపయోగాలు వివరించారు. అలాగే సేంద్రియ వ్యవసాయం చేయుట వలన మనుషులకు కలిగే ఆరోగ్యం భూమికి కలిగే సారవంతం గురించి వివరించారు భూమిపై పచ్చి రొట్టె వేయటం వలన కలిగే ఉపయోగం తెలియజేశారు అలాగే ప్రకృతి వ్యవసాయం విభాగం శిక్షణ అధికారి స్వామి బాబు ప్రకృతి వ్యవసాయం గురించి తెలియజేశారు. అలాగే ద్రవ మరియు జీవామృతం ,కిచెన్ గార్డెన్ గురించి స్వామి బాబు వివరించారు. కార్యక్రమంలో బంటుమిల్లి మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ కృత్తివెన్ను మండలం వ్యవసాయ అధికారిని జన్ని, సహాయ వ్యవసాయ సంచాలకులు బెంగాలీ గౌతమ్ , బంటుమిల్లి కృత్తివెన్నువెలుగు ఏపీఎంలు దశరథం ,శ్రీనివాస్, బంటుమిల్లి కొత్తివెన్ను వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188